
7 ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

మహబూబాబాద్ రూరల్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : మానుకోట రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఏడు ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని, కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్సై దీపికారెడ్డి శనివారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం. అతివేగం, అజాగ్రత్తగా నడుపుతూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న ట్రాక్టర్లను పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు చెప్పారు. 7ఇసుక ట్రాక్టర్లపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

ఆరోగ్యశ్రీ నిధుల గోల్‌మాల్

ఎంజీఎం ఆస్పత్రిలో వైద్యాధికారుల మాయాజాలం



- దాదాపు రూ.30 కోట్ల నిధుల ఖర్చులో చేతివాటం
- 2021-2024 కాలంలో మంజూరైన నిధులు
- వైద్య పరికరాలు, వైద్య అవసరాలకు ఖర్చు చేసే నిధుల పక్కదారి
- స్టేషనరీ, సర్జికల్, సామగ్రి సివిల్ పనులు, మందుల కొనుగోళ్ల పేరిట స్వాహా
- అనుమతులు లేవు.. క్యాష్ బుక్ లేదు..
- అత్యవసరం సాకులతో నిధులు హాంఫట్
- అక్రమాలపై నిగ్గుతేల్చిన విచారణ కమిటీ..
- రంగంలోకి దిగిన విజిలెన్స్

▪ ఆంధ్రజ్యోతి ప్రతినిధి, వరంగల్

ఉత్తర తెలంగాణలో పేదలకు పెద్ద దిక్కుగా పేర పొందిన వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో ఆరోగ్యశ్రీ నిధు లు దారి తప్పాయి. వైద్య పరికరాలు, వైద్య అవసరా లకు వినియోగించాల్సిన ఆరోగ్యశ్రీ ఫండ్‌ని నిబంధనల ను అతిక్రమించి.. అత్యవసరం సాకుతో కోట్లు కొల్లకొట్టారు. క్యాష్‌బుక్ లేకుండా.. కలెక్టర్ల అనుమతి లేకున్నా.. దర్జాగా స్టేషనరీ, ఔషధాలు, సివిల్ పనుల పేరిట స్వాహా చేశారు. 2021-24 మధ్యకాలంలో ఎంజీ ఎంకు విడుదలైన నిధులను కొందరు వైద్యాధికారులు వాటాలు పెట్టి పంచుకున్నారు. ఎంజీఎంలో ఏళ్ల తర బడి తిష్టవేసిన కొందరు వైద్యాధికారుల నిర్వాకంతో ఆరోగ్యశ్రీ నిధులు దారి తప్పాయనే టాక్ వినబడు తోంది. ఇటీవల బదిలీపై వెళ్లిన వైద్య సిబ్బంది కొందరు ఆరోగ్యశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లటంతో వెలుగులోకి వచ్చిన ఈ అక్రమాలపై ఇప్పటికే విచారణ కమిటీ నిధుల దుర్వినియోగాన్ని తేల్చింది. ఇక విజిలెన్స్ బృందం రంగంలోకి దిగటంతో ఆరోగ్యశ్రీ నిధుల మాయంలో ఎవరి పాత్ర ఎంత అనేది తేలాల్సి ఉంది.

అక్రమార్కుల కన్ను

ఎంజీఎం అస్పత్రిలో ఆరోగ్యశ్రీ నిధుల దుర్వినియోగం వైద్యశాఖలో కలకలం రేపుతోంది. ప్రభుత్వ అస్పత్రిలో ఆరోగ్యశ్రీ పథకం కింద చికిత్స అందిస్తే.. ఆ మొత్తాన్ని అస్పత్రికి ఆరోగ్యశ్రీ ట్రస్టు ద్వారా చెల్లిస్తుంది. ఉదాహరణకు ఏదైనా జబ్బుతో రోగి ప్రభుత్వ అస్పత్రిలో కూడా ఆరోగ్యశ్రీ పథకం కింద చికిత్స పొందవచ్చు. ఆ చికిత్సకు రూ.లక్ష వరకు బిల్లు అయితే ఆరోగ్యశ్రీ ట్రస్టు నుంచి ఆ మొత్తం ప్రభుత్వ అస్పత్రికి చేరుతుంది. ఈ రూ.లక్షలో ఆయా జబ్బులను బట్టి 25 శాతం నుంచి 30శాతం వరకు చికిత్స అందించిన వైద్యుడితో పాటు వారికి సహకరించిన వైద్య సిబ్బందికి చెల్లిస్తారు. మిగిలిన 70శాతం నుంచి 75శాతం నిధులు అస్పత్రి ఖజానాలో జమ అవుతుంది. ఎంజీఎంలో ప్రతి నెల వందల సంఖ్యలో ఆరోగ్యశ్రీ కింద వైద్య చికిత్స అందిస్తున్నారు. వీటి ద్వారా వచ్చిన మొత్తాన్ని ఎంజీఎంలో పేదలకు వైద్యం అందించేందుకు కావాల్సిన వైద్య పరికరాలు, పేషెంట్‌లకు కావాల్సిన సౌకర్యాలకు వినియోగించాల్సి ఉంటుందని వైద్య నిపుణులు చెప్పుతున్నారు. ఎంజీఎంకు 2021-22 ఆర్థిక సంవత్సరం నుంచి 2022-23, 2023-2024 ఆర్థిక సంవత్సరంలో సుమారుగా రూ.29.30కోట్ల వరకు నిధులు ఆరోగ్యశ్రీ ద్వారా వచ్చినట్లుగా సమాచారం. భారీ మొత్తంలో నిధులు వస్తుండటంతో కొందరు కక్కుర్తి వైద్యుల కన్నుపడింది. నిబంధనలను తొంగలో తొక్కి.. అత్యవసరమనే సాకుతో నకిలీ బిల్లులతో (మిగతా 7వ పేజీలో)



మానుకోటలోని ఆర్టీసీ కాలనీలో సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న భూక్య మురళీనాయక్

పట్టణాభివృద్ధిలో భాగస్వాములు కావాలి

ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్

మహబూబాబాద్ టౌన్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : మానుకోట పట్టణాభివృద్ధిలో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలని స్థానిక ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ కోరారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రం శివారు ఆర్టీసీ కాలనీలో ఎస్‌డీఎఫ్ నిధులు రూ.5 లక్షలతో నిర్మించతల పెట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునిసిపల్ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు కేటాయించిందని చెప్పారు. మునిసిపల్ డీఈ ఉపేందర్, పోతురాజు రాజు, నిమ్మల శ్రీను, గుగులోతు వెంకట్‌నాయక్, ఎడ్ల రమేష్, దండెబోయిన బుజ్జి వెంకన్న, శ్యాంరావు, సల్వాది దిలీప్, బండారు వెంకన్న, కాల్సాని శ్రీనివాస్‌రెడ్డి, సారయ్య, సంపంగి రాంచంద్రు, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అజ్మీర సురేష్ నాయక్ పాల్గొన్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటు అభినందనీయం

ఇనుగుర్తి :ప్రజల భద్రత కోసం తన సొంత డబ్బులను వెచ్చించి సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే మురళీనాయక్ అన్నారు. ఇనుగుర్తి, అయ్యగారిపల్లిలో రూ.2.5 లక్షలతో 20సీసీ కెమెరాలను అయ్యగారిపల్లికి చెందిన భూక్య శోభన్‌బాబు సొంత ఖర్చులతో ఏర్పాటు చేయగా, ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎస్‌ఐ జి.కరుణాకర్, కేసముద్రం మార్కెట్ చైర్మన్ సంజీవరెడ్డి, కొట్టం రాము, కూరెళ్లి సతీష్, భైరు అశోక్, చిన్నాల కట్టయ్య పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

మహబూబాబాద్ రూరల్, నవంబరు15 (ఆంధ్రజ్యోతి) : జిల్లా కేంద్రం కొత్తబజారులోని పలుకాలనీల్లో ఆదివారం ఉదయం 8 గంటల నుంచి 11.30 గంటలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు టౌన్-2 ఇన్‌చార్జి ఏఈ హరీష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని మిలటరీ కాలనీ, బీసీ కాలనీ, మెడికల్ కళాశాల, గోపాల్‌నగర్ కాలనీ, మూడుకొట్ల సెంటర్, నందమూరి నగర్, లెనిన్ నగర్, ఇందిరా కాలనీ, ధర్మన్నకాలనీ, సిగ్నల్ కాలనీ, బ్యాంక్ కాలనీ, అయ్యప్పనగర్, కురవి రోడ్డు ఏరియా, సాలార్‌తండా ఏరియా, రెడ్డి బజార్, మార్వాడీ సత్రం, పులిగోపాల్‌రావు నగర్, పత్తిపాక ఏరియా, నెహ్రూసెంటర్‌లో సబ్ స్టేషన్‌లో మరమ్మతుల దృష్ట్యా విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు చెప్పారు.

కూరగాయలు పిరం..

- మొంథా తుపాన్ ఎఫెక్ట్..
- అకాల వర్షాలతో దెబ్బతిన్న తోటలు, ఆకుకూరలు
- మార్కెట్లో భగ్గుమంటున్న కూరగాయల ధరలు
- తుఫాన్, కార్తీక మాసం, అయ్యప్ప పడిపూజలతో పెరిగిన రేట్లు
- పచ్చడి మెతుకులే దిక్కంటున్న సామాన్య, మధ్యతరగతి ప్రజలు

8



మానుకోట మార్కెట్‌లో కూరగాయలు విక్రయిస్తున్న వ్యాపారి

సాధారణ ప్రసవాలు అయ్యేలా చర్య తీసుకోవాలి

డీఎంహెచ్‌వో రవిరాథోడ్

నెహ్రూసెంటర్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : ప్రసవం కోసం వచ్చే గర్భిణీలకు ఆపరేషన్లు చేయకుండా సాధారణ కాన్పు జరిగేలా చూడాలని డీఎంహెచ్‌వో భూక్య రవిరాథోడ్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ కార్యాలయంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులతో శనివారం గుగూల్ మీట్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో సాధారణ ప్రసవాల సంఖ్యను పెంచేలా కృషి చేయాలన్నారు. అసంక్రమిత వ్యాధులైన బీపీ, షుగర్, క్యాన్సర్, 30 ఏళ్ల పైబడిన వారందరికి వైద్య పరీక్షలు చేయించాలని, ప్రతీ ఒక్కరికి మందులు అందేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సుధీర్‌రెడ్డి, సారంగపాణి, లక్ష్మీనారాయణ, విజయ్‌కుమార్, ప్రత్యూష, కేవీ రాజు పాల్గొన్నారు.

టీచర్లకు ఆంగ్లంపై శిక్షణ ఉపయోగకరం

జిల్లా విద్యాశాఖాధికారి దక్షిణామూర్తి

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు ఆంగ్లనైపుణ్యం పెంపొందించేందుకు ఎల్టా ఆధ్వర్యంలో ఇంగ్లిష్ ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం ఎంతగానో ఉపయోగపడుతుందని జిల్లా విద్యాశాఖాధికారి దక్షిణామూర్తి తెలిపారు. డీఈవో కార్యాలయంలో శనివారం ఇంగ్లీష్ ఒలంపియాడ్ (ఎల్టా) పోస్టర్లను ఆవిష్కరించి, మాట్లాడారు. ఎల్టా జిల్లా ప్రధాన కార్యదర్శి రామ్మోహన్ మాట్లాడుతూ ఎల్టా తెలంగాణ, భారతి ఎయిర్టెల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 15న పాఠశాల స్థాయిలో శిక్షణ ఇవ్వడం జరిగిందని, 27న మండలస్థాయి, డిసెంబరు 18న జిల్లాస్థాయి, 8 జనవరి, 2026న రాష్ట్రస్థాయిలో ఇంగ్లిష్ ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఏడీ రాజేశ్వర్, అధికారులు శ్రీరాములు, అప్పారావు, శ్యామలాదేవి, దేవుల పాల్గొన్నారు.

టెన్త్‌లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలి..

పదో తరగతి వార్షిక పరీక్ష ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా విద్యార్థులను సన్నద్ధం చేయాలని డీఈవో దక్షిణామూర్తి అన్నారు. మహబూబాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం సాదుల ముత్తయ్య జ్ఞాపకార్థం మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆయన కుమారుడు సాదుల సారంగపాణి రూ. 35 వేల విలువ గల స్టడీ మెటీరియల్‌ను ఎస్సెస్సీ విద్యార్థులకు పంపిణీ చేశారు. టౌన్ సీఐ మహేందర్‌రెడ్డి, పుట్టా శంకరయ్య, అప్పారావు, వెంకటేశ్వర్లు, సిరినాయక్, వాసుదేవ్, శరిరామ్, మాధవి, రామ్మోహన్, అశోక్‌రెడ్డి, ప్రతిభ, లత, శ్రీదేవి, కల్యాణి, శోభా, జబర్‌లాల్, పద్మావతి, నాగమణి, రవీందర్, నరేష్, శ్రీధర్, హేమ, రుబీనా పాల్గొన్నారు.



ఎస్సెస్సీ స్టడీ మెటీరియల్ అందచేసిన సారంగపాణిని సన్మానిస్తున్న డీఈవో దక్షిణామూర్తి

క్వారీలో కంప్రెషర్ బోల్తాపడి ఒకరి మృతి

మృతుడిది యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు

కేసముద్రం, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కాట్రపల్లి సమీపంలోని గ్రానైట్ క్వారీలో శనివారం కంప్రెషర్ ట్రాక్టర్ బోల్తాపడి యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరుకు చెందిన గుంజ రాములు (53) అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్‌ఐ కె.క్రాంతికిరణ్ తెలిపారు. ఎస్‌ఐ తెలిపిన ప్రకారం. కంప్రెషర్ ట్రాక్టర్ యజమాని, డ్రైవర్ అయిన గుంజ రాములు నాలుగేళ్ల క్రితం మండలంలోని అర్పనపల్లి గ్రామంలో ఇల్లు అద్దెకు తీసుకుని నివసిస్తున్నాడు. కాట్రపల్లి సమీపంలో శ్రీసాయిబాలాజీ క్వారీలో బండరాళ్లను పగులగొట్టే పనిని కొద్దిరోజులుగా నిర్వహిస్తున్నాడు. సాయంత్రం సమయంలో క్వారీ పైభాగంలో ట్రాక్టర్‌ను రాములు నడుపుతుండగా బ్రేకులు ఫెయిల్ క్వారీలోపల బోల్తాకొట్టింది. దీంతో రాములుపై కంప్రెషర్ ఇంజన్ పడడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య లచ్చమ్మ, కుమారుడు ఉన్నారు. ఇదిలా ఉండగా తమకు పరిహారం చెల్లించేంత వరకు మృతదేహాన్ని తొలగించేది లేదని కుటుంబసభ్యులు అడ్డుకున్నారు. ఘటన స్థలానికి కేసముద్రం సీఐ సత్యనారాయణ చేరుకొని పరిశీలించారు.



కాట్రపల్లి క్వారీలో ట్రాక్టర్ ప్రమాదంలో మృతి చెందిన రాములు



ధ్వంసమైన కంప్రెషర్ ట్రాక్టర్ ఇంజన్

WANTED

A Reputed EM High School at PARKAL area required two Primary Leady Teachers. (40 Km away from Hanamkonda)

Cell : 9000264413

WANTED

SR. MARKETING EXECUTIVES (P.R.O-10), JR. MARKETING EXECUTIVES (P.R.O-20), MALE COUNSELLORS-5, FEMALE COUNSELLORS-5, TELECALLERS-15, MALE WARDENS-5, FEMALE WARDENS-5,

Note : Experienced Candidates will be Give Preference.

INTERVIEW:17,18, 19 TIMINGS: 10 AM -6PM

BANSAL CLASSES PRIVATE LIMITED

BANSAL JUNIOR COLLEGE

Naimnagar, Opp:CMR Shopping Mall Hanumakonda

Cell.No 8099339699

MPC+IIT JEE I BIPC+NEET

Produced 1,00,000+IITians,NITians & Doctors



లోక్ అదాలత్‌లో మాట్లాడుతున్న అబ్దుల్ రఫీ

సత్వర న్యాయం కోసమే ప్రత్యేక లోక్ అదాలత్


జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి మహ్మద్ అబ్దుల్ రఫీ

మహబూబాబాద్ రూరల్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : కక్షిదారులకు సత్వర న్యాయం కోసమే ప్రత్యేక లోక్ అదాలత్‌ను నిర్వహించినట్లు జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి మహ్మద్ అబ్దుల్ రఫీ అన్నారు. మహబూబాబాద్ జిల్లా కోర్టు ఆవరణలో శనివారం ప్రత్యేక లోక్ అదాలత్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ లోక్ అదాలత్‌లో 817 కేసుల పరిష్కారానికి కృషి చేసిన ఎస్పీ, పోలీస్ యంత్రాంగాన్ని అభినందించారు. సీనియర్ సివిల్ జడ్జి శాలిని మాట్లాడుతూ డిసెంబరులో జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను కూడా కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్జిలు స్వాతిమురారి, కృష్ణతేజ్, ప్రభుత్వ న్యాయవాది నగేష్‌కుమార్, బార్ అసోసియేషన్ కార్యదర్శి సిద్ధార్థ, డీఎస్పీ తిరుపతిరావు, న్యాయవాదులు కొండపల్లి కేశవరావు, తుంపిళ్ల శ్రీనివాస్, మామిడాల సత్యనారాయణ పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగు చేసుకోవాలి

వీసీలో ఉద్యానవన శాఖ సంచాలకుడు యాస్మిన్‌బాషా


మహబూబాబాద్‌అగ్రికల్చర్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): వరిలో ఆయిల్‌పామ్ సాగు చేపట్టి, సాగు విస్తీర్ణం పెంచాలని రాష్ట్ర ఉద్యానవన, పట్టు పరిశ్రమశాఖ సంచాలకుడు యాస్మిన్‌బాషా అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ నుంచి ఆయిల్‌పామ్ ప్రగతిపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా ఉద్యానవన శాఖ అధికారులతో శనివారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరివేసే ముందు ఆయిల్‌పామ్ మొక్కలు నాటుకోవాలని సూచించారు. 3, 4 సంవత్సరాల తర్వాత పంట ఎదిగి ఎకరాలకు రూ.లక్ష ఆదాయం పొందవచ్చని, జిల్లాల్లో ఆయిల్‌పామ్ సాగుకు అనువైన నేలలు ఉన్నాయని తెలిపారు. అనంతరం జిల్లాలోని వ్యవసాయ అధికారులతో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి మరియన్న సమావేశాన్ని నిర్వహించి, మాట్లాడారు. ఆయిల్‌పామ్ సాగుపై రైతులకు అవగాహన కల్పించి, సాగు విస్తీర్ణం పెంచాలని ఆయన సూచించారు.




సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఉద్యానవనర శాఖ అధికారి మరియన్న

కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కమిటీ ఎన్నిక

మహబూబాబాద్ టౌన్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం (టీకేజీకేఎస్) జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మహబూబాబాద్ వర్తక సంఘం భవనంలో జరిగిన సంఘం జిల్లా మహాసభలో రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎంవీ రమణ, బెల్లంకొండ వెంకటేశ్వర్లు సమక్షంలో 38 మందితో నూతన కమిటీ ఎన్నుకున్నారు. స్థానిక పెరుమాండ్ల జగన్నాథం భవన్‌లో శనివారం వారు జిల్లా కమిటీని ప్రకటించారు. జిల్లా అధ్యక్షుడిగా గౌని వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా యమగాని వెంకన్న, గౌరవ అధ్యక్షుడిగా పానుగంటి వీరస్వామి, కార్యదర్శిగా మోడెం వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా ఉప్పలయ్య, సత్యనారాయణ, రామన్న, శ్రీనివాస్, సహాయ కార్యదర్శులుగా యాకన్న, వెంకన్న, నాగేశ్వర్‌రావు, మధు, యాకన్నను ఎన్నుకున్నారు



గౌని వెంకన్న అధ్యక్షుడు



వెంకన్న కార్యదర్శి

Economy Classified Display COLOUR CLASSIFIED DISPLAY

ఆంధ్రజ్యోతి లో ప్రకటన ఇవ్వండి - అధిక ప్రచారం పొందండి

బ్లాక్ & వైట్ స్కేర్ సెం.మీ. Rs.170/-

ప్రతి మంగళ వారం & శుక్ర వారం మాత్రమే కలర్ స్కేర్ సెం.మీ. Rs. 220/-

సింగిల్ మరియు డబుల్ కాలమ్స్ మాత్రమే...

వివరాలకు సంప్రదించగలరు

హన్మకొండ : 9985411172, 9985411677,
వరంగల్ : 9949638376, 9985408173
జనగామ : 9866431354, మహబూబాబాద్ : 9985418040
తొర్రూరు : 9985418040, జయశంకర్ : 9985401232
నర్సంపేట : 9949638376

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి



వరి తేమ శాతాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

తొర్రూరు, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): రబీ సీజన్ లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్లను వేగవంతం చేయాలని రవాణా విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో అన్నారు. శనివారం తొర్రూరు మార్కెట్ ఆవరణలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి సిబ్బందికి తగు సూచనలు చేశారు. వాతావరణ పరిస్థితులను రైతులకు ఎప్పటికప్పుడు సమాచారం ఇస్తూ జాగ్రత్త పర్చాలని, కొనుగోలు చేసిన ధాన్యం వెంటనే మిల్లులకు తరలించాలని, ట్రాన్స్ పోర్టు విషయంలో ఇబ్బందులు ఏర్పడితే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. కొనుగోలు కేంద్రాల్లో టెంట్లు, త్రాగునీరు మౌళిక వసతులు ఏర్పాటు చేయాలని, సన్న, దొడ్డురకం వడ్లకు ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేసి కొనుగోళ్లు చేపట్టాలన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందన్నారు. వడ్ల నాణ్యత పరిశీలించి మద్దతు ధర నిర్ణయించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, పీఏసీఎస్ సీఈవో మురళి, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు ఉన్నారు.

నాణ్యమైన విత్తనం- రైతన్నకు నేస్తం

మరిపెడ రూరల్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): నాణ్యమైన విత్తనం- రైతన్నకు నేస్తమని వరంగల్ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్త డాక్టర్ డీ వీరన్న అన్నారు. శనివారం మరిపెడ మండలంలోని లచ్యా తండా జీపీ పరిధిలోని రైతులకు డబ్ల్యూజీఎల్-44(సిద్ధి) వరి వంగడం గుణగణాలను వివరించారు. ఆయన రైతులతో మాట్లాడారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్త రణ అధికారి స్రవంతి, రైతులు బాబునాయక్, దేవేందర్, పున్నారెడ్డి, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

పెద్దవంగర, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని జడ్పీ మాజీ ఫ్లోర్ లీడర్ నెమురుగొమ్ముల ప్రవీణ్‌రావు అన్నారు. శనివారం మండలంలోని ధరావత్ సోమాని(41) మరణించగా మృతుడి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. కాంగ్రెస్ నాయకలు బానోత్ సీతారామ్, ఎల్లయ్య, రవి, చట్టు యాకన్న, యాదగిరి, భద్రు ఉన్నారు.

గత యాసంగి ధాన్యానికి బోనస్

● ప్రభుత్వ విప్ రాంచంద్రు నాయక్



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ రాంచంద్రునాయక్

దంతాలపల్లి, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : గత యాసంగిలో రైతులకు చెల్లించాల్సిన ధాన్యం బోనస్‌ను డిసెంబరులోగా చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచంద్రునాయక్ అన్నారు. శనివారం ఆయన మండలంలోని రామానుజపురం, పెద్దముప్పారం, దంతాలపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లలో తెలంగాణ రాష్ట్రాన్ని తీవ్రంగా నష్టపరిచిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పండించిన ధాన్యం పంటను ఐకేపీ, పీఏసీఎస్ ద్వారా కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చర్యలుచేపట్టిందన్నారు.ధాన్యాన్ని నేరుగా రైతులు కొనుగోలు కేంద్రానికి తీసుకోరావాలన్నారు. మధ్య దళారులకు అమ్మొద్దన్నారు. తేమ శాతం 17లోపు ఉండాలన్నారు. ఏ గ్రేడ్ సన్నాలకు 2,389, బీ, గ్రేడ్ ధాన్యం రూ.2,369 ధరను ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. వీటికి మూడు రోజుల్లో రైతులకు తమ వ్యక్తిగత ఖాతలో నగదును జమా చేస్తారన్నారు. కొనుగోలు కేంద్రం వద్ద అధికారులు రైతులకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయాధికారులు రైతులకు ప్రత్యేక అవగాహన కల్పించి పత్తిని, ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం సన్నాలకు రూ.500 బోనస్ ఇవ్వనుందన్నారు. ఏఈవో దిక్షిత్‌కుమార్, ఎంపీవో అఫ్సరపాషా, ఏఎమ్సీ వైస్ ఛైర్మన్ భట్టునాయక్, పీఏసీఎస్ ఛైర్మన్ రాముగౌడ్, సీఈవో వెంకన్నగౌడ్, మాజీ ఎంపీటీసీ యాకన్న నాయకులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలు



నెట్‌బాల్ క్రీడల ప్రారంభోత్సవంలో మాట్లాడుతున్న ఎంపీడీవో

తొర్రూరు రూరల్, నంబరు 15 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని గుర్తూర్ మోడల్ స్కూల్‌లో శనివారం 69 ఎస్.జీ.ఎఫ్.ఐ నెట్ పోటీలు ఉత్సహంగా ప్రారంభమయ్యాయి. మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు అధ్యక్షతన ఎంపీడీవో వెంకటేశ్వర రావు, ఎంఈవో మహంకాళి బుచ్చయ్య, రాష్ట్ర పరిశీలకులు సమ్మయ్యలు ప్రారంభించారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్ ఉంటుందన్నారు. క్రీడలు స్నేహభావం పెంపొందడంతో పాటు, క్రమశిక్షణ పెంపొందుతోందన్నారు. ఈ కార్యక్రమంలో కో-ఆర్డినేటర్ పి.వి రమణ, ఏజీఎఫ్ఐ సహాయకుడు సీహెచ్.ఐలయ్య, పీడీ, పీఈటీ కొప్పుల శంకర్, సురేశ్, వరప్రసాద్, జిల్లా నెట్‌బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తుమ్మ సురేశ్, మల్లయ్య, ఎమ్డీ.ఇమామ్, చంద్రబాను, ఉమ్మడి పది జిల్లాల నుంచి విచ్చేసిన క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

తొర్రూరు కోర్టులో ప్రత్యేక లోక్ అదాలత్



కేసులు పరిష్కరిస్తున్న జడ్జి ధీరజ్ కుమార్

తొర్రూరు, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : మండల న్యాయ సేవాసంస్థ ఆధ్వర్యంలో శనివారం తొర్రూరు జూనియర్ సివిల్ కోర్టు ఆవరణలో ప్రత్యేక లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జూనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవా సంస్థ ఛైర్మన్ దామెర ధీరజ్ కుమార్ హాజరై మాట్లాడుతూ కక్షిదారులు రాజీకి అవకాశం ఉన్న కేసులను లోక్ అదాలత్‌లలో పరిష్కరించుకోవాలని సూచించారు. రాజీమార్గమే రాజమార్గమని, క్షణికావేశాలకు పోయిన కేసులు లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవచ్చని, న్యాయ సేవా సంస్థ అందించే సలహాలు తీసుకోవాలన్నారు. ఈ లోక్ అదాలత్‌లో క్రిమినల్ రాజీ కేసులు 49, జరిమానా విధించిన కేసులు 154, సివిల్ కేసులు 3, డ్రంకెన్ డ్రైవ్ కేసులు 133, పెట్టీ కేసులు 55, ఎక్సైజ్ కేసులు 2, పీఎల్సీ కేసులు 2, మొత్తం 398 కేసులు పరిష్కరించి రూ.12లక్షల 38వేల జరిమానా విధించామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీపీ వి.రేవతిదేవి, సీఐ గణేష్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ముకుందరావు, రఘురామ్ రెడ్డి, లాలు, గౌస్, యాకేందర్, కోర్టు పరిధిలోని పోలీసులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

లబ్ధిదారులకు ఇళ్లు ఇచ్చే వరకు పోరాటం

తొర్రూరు, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల పంపిణీ చేపట్టేంతవరకు పోరాటం ఆగదని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బొల్లం అశోక్ అన్నారు. తొర్రూరు పట్టణంలో నిర్మించి ఉన్న ఇళ్ల పంపిణీ చేపట్టాలని కోరుతూ పార్టీ ఆధ్వర్యంలో ప్రారంభించిన రిలే నిరాహార దీక్షల వద్ద శనివారం మద్దతుగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు యాకూబ్, దర్గయ్య, శ్రీను, మహేశ్, శోభ, అరుణ, వసంత ఉన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

తొర్రూరు, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గన్నోజు ప్రసాద్, కొరివి సుధాకరాచారి అన్నారు. శనివారం జిల్లా విద్యాశాఖ అధికారి దక్షిణమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఎస్టీయూ ఉపాధ్యాయ సంఘ సభ్యులు తదితరులు ఉన్నారు.

విద్యార్థులు ప్రతిభ కనబర్చడం అభినందనీయం

తొర్రూరు, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : ఐఐటీ మద్రాసు యూనివర్సిటీ నిర్వహించిన స్కూల్ కాంటెంట్ ప్రోగ్రామ్‌లో తొర్రూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చడం అభినందనీయం అని పాఠశాల హెచ్ఎం లక్ష్మీనారాయణ, ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయురాలు హనుమాండ్ల జ్యోతి అన్నారు. శనివారం పాఠశాల ఆవరణలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రేణుక, బ్రహ్మానంద రెడ్డి, సురేష్, చంద్రమౌళి, లక్ష్మీనారాయణ, రాణి, గీత తదితరులు ఉన్నారు.

భూ సమస్యల పరిష్కారానికి యాత్ర శిబిరం

పెద్దవంగర, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : ఈ నెల 17న మండల కేంద్రంలో లీఫ్స్ సంస్థ వ్యవస్థాపకుడు భూమి సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో రైతులకు సాగు చట్టాలపై అవగాహన, భూ సమస్యల పరిష్కరం కోసం సాగు న్యాయ యాత్ర శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు లీఫ్స్ సంస్థ సలహాదారుడు కరుణాకర్ దేశాయ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో భూ సమస్యలను పరిష్కరిచేందుకు సాగు న్యాయ యాత్ర ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రైతులు వినియోగించుకోవాలన్నారు.

గుండెపోటుతో వ్యాపారి మృతి



పూర్ణచారి(ఫైల్)

దంతాలపల్లి, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రానికి చెందిన ప్రముఖ జ్యువెలరీ షాపు నిర్వాహకుడు దురుసోజు పూర్ణచారి (45) శనివారం సాయంత్రం గుండెపోటుతో మృతి చెందాడు. మృతుడు మధ్యాహ్నం తన ఇంటి వైపునకు బైక్‌పై వెళ్తుండగా గుండెపోటు రావడంతో స్థానికులు తొర్రూరు ప్రైవేటు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలోనే మృతి చెందాడన్నారు. పూర్ణచారి గత 20 ఏళ్ల కిందట కేస ముద్రం మండలం నారాయణపురం నుంచి వలస వచ్చారు. ఆయన అనేక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ ప్రజల మన్ననలను పొందారు. ఆయన మృతికి పలువురు సంతాపం తెలిపారు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

హైవేపై లారీ ఢీకొని వ్యక్తి మృతి

దంతాలపల్లి, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : ఖమ్మం-వరంగల్ జాతీయ రహదారిపై గల బీరిశెట్టిగూడెం పంతులు తండా వద్ద శనివారం సాయంత్రం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో బైకిస్టు అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానిక ఎస్సై పిల్లల రాజు కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. పెద్దగుడరు మండలం బామాండ్లపల్లికి చెందిన పస్తం వీరస్వామి(45) దంతాలపల్లికి బంధువుల ఇంటికి వచ్చి తిరుగు ప్రయాణంలో మండలంలోని బీరిశెట్టిగూడెం పంతులు తండ వద్ద ఖమ్మం వైపు నుంచి వస్తున్న లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. శవ పంచనామా చేసి పోస్టుమార్టానికి జిల్లా ఏరియా ఆసుపత్రికి తరలించారు.

రైతులకు చి‘వరి’ కష్టాలు

● వరి కోత యంత్రాలకు పెరిగిన డిమాండ్ ● మొంథా తుఫానుతో నేలవారిన పంటలు ● ఇబ్బందులు పడుతున్న అన్నదాతలు



మండలంలోని చెర్లపాలెం గ్రామంలో నేలవారిన వరి కోస్తున్న వరికోత మిషన్

తొర్రూరు రూరల్, నవంబరు 15(ఆంధ్రజ్యోతి): రైతులకు కష్టాలతో ఆరంభమైన వానాకాలం సాగు చి‘వరి’ కోత దశ వరకు రైతులకు కష్టాలు తప్పడం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఖరీఫ్ సీజన్ ఆరంభంలో వర్షాలు సకాలంలో కురువకపోవడంతో బోర్లు, బావుల కింద కొద్దిపాటి నీటితో సాగు చేసిన పంటలు కోతకు వచ్చిన సమయంలో ఒక్కసా రిగా కురిసన మొంథా తుఫాన్‌తో వరి పంట నేలవారగా, పత్తి పంట తెగుళ్లతో పెట్టుబడి పెరిగింది. వానాకాలంలో తొర్రూరు మండలంలో సుమారు 18,500 ఎకరాల్లో వరి, 7300 ఎకరాల పత్తి సాగు చేశారు. గత నెలలో మొంథా తుఫాన్ కురువడంతో పత్తి పంటకు నష్టం వాటిలింది. ప్రస్తుతంలో మండలంలో వరి కోతలు, పత్తిపంట ఏరివేత ఒక్కేసారి కావడంతో కూలీల కొరతతో కూలీల రేట్లు అధికంగా పెరిగాయి. పత్తి తీయబోతే రూ.250 నుంచి రూ.300 ఉండగా కూలీల కొరత ఏర్పడటంతో రైతులు వరికోత యంత్రాలను ఆశ్రయిస్తే ధరలు భారీ గానే ఉంటున్నాయని వెల్లడిస్తున్నారు. వరి కోత యంత్రం గంటకు రూ.2500అడుగుతుండా, వర్షాకాలం కావడంతో పొలం దిగబాటుకు గురవుతోందని చైన్‌సిస్టమ్ యంత్రాలతో కోయిస్తే రూ.3500 నుంచి రూ.4వేల వరకు డిమాండ్ చేస్తున్నారు. దీంతో ఎకరం పొలం సాగు చేసినపట్టి నుంచి కోత కోసే వరకు రూ.35వేల వరకు ఖర్చు వస్తుంది. రైతులకు ఏమి మిగలడం లేదని పెట్టిన పెట్టుబడి కూడ వచ్చే పరిస్థితి లేదని దిగాలు చెందుతున్నారు.

మొంథా తుఫాన్‌తో నేలవారిన పంటలు

వర్షాకాలంలో ప్రారంభంలో కురిసన చినుకులకు రైతులకు ఆశకలిగించాయి. ఆగస్టు, సెప్టెంబరు, కురిసిన కొద్దిపాటి వర్షాలకు మండలంలోని అన్ని చెరువులు, కుంటలు నిండటంతో పంటలు కూడ సమృద్ధిగా పండాయి. అయితే ఒక్కసారిగా అక్టోబరులో వచ్చిన మొంథా తుఫాన్, గాలివానతో మండలంలో సుమారు వెయ్యి ఎకరాల్లో నష్టం వాటిల్లినట్లుగా అధికారులు ప్రాథమిక అంచనా వేయగా, చేతికివచ్చిన 5వేల ఎకరాల్లో వరి పంట నేలవారింది. నేలవారిన వరి పంటను కోయడానికి మిషన్ సాధరణ సమయానికి కంటే అధికంగా పడుతుండటం, బురదమయంగా మారడంతో దిగపాటు పొలాల్లో వరి కోత కోసే మిషన్లు రావడానికి తీవ్ర ఇబ్బందులు పడు తున్నారు. దీంతో మిషన్ల దిగపాటుతో రైతుపై అధికంగా ఆర్థికభారం పడుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రెండెకరాలకు రూ.20వేల ఖర్చు అయింది

- దొనుక ఉప్పలయ్య, అమ్మాపురం రైతు



వరి కోతదశలో మొంథా తుఫాన్ వర్షాలు రావడంతో 2 ఎకరాల వరి పంట నేలవారింది. దీంతో చైన్‌సి స్టమ్ మిషన్‌తో వరి కోయించాను. 2 గంటల్లో కోయాల్సిన వరిపొలం ఐ దు గంటల సమయం పట్టింది. వరి కోతకే రూ.20 వేలు ఖర్చు అయింది. దిగుబడి తగ్గడంతో ఆర్థికంగా చితికిపోతున్నాం.

ఘనంగా బిర్సాముండా జయంతి



కొత్తగూడలో బిర్సాముండా జయంతిని నిర్వహిస్తున్న నాయకులు

కొత్తగూడ, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : బిర్సాముండా జయంతిని కొత్తగూడలో శనివారం తుడుందెబ్బ నాయకులు ఘనంగా నిర్వహించారు. బిర్సాముండా చిత్రపటానికి పూలమాల వేశారు. నినాదాలు చేశారు. కార్యక్రమంలో తుడుం దెబ్బ నాయకులు ఆగబోయిన రవి, కుంజ నర్సింగరావు, పూనెం సందీప్ కుమార్, ఈక విజయ్, మల్లెల సారయ్య, ఉద్యోగ సంఘం నాయకులు సిద్ధబోయిన భిక్షం, కంగాల లక్ష్మీనర్సు, సిద్ధబోయిన లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వజ్జ సారయ్య, అధికార ప్రతినిధి ఇర్ప రాజేశ్వర్, నాయకుడు తోలెం అనంత రావు, దొర పటేళ్ల సంఘం నాయకుడు వట్టం శ్రీను పాల్గొన్నారు. వనవాసి కల్యాణ పరిషత్ ఆధ్వర్యంలో కొత్తగూడలో బిర్సాముండా జయంతిని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వనవాసి కల్యాణ పరిషత్ జిల్లా సంఘటన మంత్రి వాసం రమేష్, జిల్లా అధ్యక్షుడు కల్తీ ఎల్లయ్య, జిల్లా సహ సంఘటన మంత్రి వట్టం రమేష్, ప్రచార కార్యదర్శి వజ్జ వీరభద్రస్వామి, ఏకోపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విప్లవోద్యమ నిర్మాత పుల్లారెడ్డి



న్యూడెమోక్రసీ వాల్ పోస్టర్లను విడుదల చేస్తున్న కార్యకర్తలు

గార్ల, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : భారత కమ్యూనిస్టు పార్టీలో అగ్రనాయకుల్లో చంద్ర పుల్లారెడ్డి ఒకరని న్యూ డెమోక్రసీ మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు అన్నారు. అమరవీరుల వారోత్సవాల సందర్భంగా ఆ పార్టీ ముద్రించిన గోడ ప్రతులను గార్లలో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నక్సల్ బరి ఉద్యమంలో గొప్ప నాయకున్ని న్యూడెమోక్రసీ కోల్పోవడంతో కమ్యూనిస్టు ఉద్యమాని తీరనిలోటన్నారు. ఈ కార్యక్రమంలో జడ సత్యనారాయణ, జినక్రు, మాన్యనాయక్, గౌని మల్లేశ్ పాక వీరన్న, ఎస్.మంగయ్య, జడ ఐలమ్మ, ఇర్రి రవి పాల్గొన్నారు.


వరిలో యాజమాన్య పద్ధతులు పాటించాలి

గార్ల, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : వరి పంటలో రైతులు యాజమాన్య పద్ధతులు పాటించి, దిగుబడులు సాధించాలని జిల్లా వ్యవసాయ శాఖాధికారి విజయనిర్మల సూచించారు. శనివారం బుద్ధారం గ్రామంలో వరంగల్-44 (సిద్ధి) వరిలోక్షేత్ర సందర్శన చేపట్టి రైతులు పలు సూచనలు చేశారు. తక్కువ నీటితో పంటలు పండే వరి వంగడాను రైతులు వినియోగించుకోవాలని కోరారు. రైతులు విత్తనాభివృద్ధి అవగాహన పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో విస్తరణాధికారి రాజ్యలక్ష్మి ఏవో రావటి రామారావు, రైతులు రావూరి లోకేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు

కురవి, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : కార్తీకమాసం పురస్కరించుకుని మొగిలిచర్ల రామాలయంలో శనివారం సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహించారు. రామాలయంలో జరిగిన వ్రతాల్లో గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం వనభోజనాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఓడీసీఎంఎస్ ఛైర్మన్ నూకల అనిత-వేణుగోపాల్‌రెడ్డి, గీత-నరేష్, ధనలక్ష్మి-శ్రీనివాస్ దంపతులతో పాటు లచ్చయ్య, నరేందర్, వీరన్న పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక



రాంచందర్

కొత్తగూడ, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఈసం నర్సింగరావు, ఎన్నికల పరిశీలకుడు షేక్ యాకూబ్ ఆధ్వర్యంలో శనివారం ఆ సంఘం మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా పూనెం రాంచందర్, ప్రధాన కార్యదర్శిగా బోడ మంగీలాల్, ఉపాధ్యక్షులుగా ఇర్ప జయసుధ, వట్టం సాయిలు, వాసం కిషందర్, కోశాధికారిగా మోహన్‌లాల్, కార్యదర్శులుగా తుర్స శ్రీరాములు, కల్తీ రాధిక, ఇర్ప నారాయణ, శ్రీకళ, వజ్జ సుభాష్, సుకన్య, వజ్జ శ్రీరాములు, ఆడిట్ కమిటీ సభ్యులుగా ఎం.వీరాస్వామి, కొమురయ్య, యాకాంతం, ఎఫ్‌డబ్ల్యూఎఫ్ కన్వీనర్‌గా శివకృష్ణ ఎన్నికయ్యారు.



WANTED
★ Sales Executives are required to Work in Sri Vijaya Venkata InfraDevelopers Company. Interview Will be Held on 17,18 & 19/11/2025. Warangal Cell.No: 9182798938, 9676802523
AJW-441

WANTED
★ Pre-Primary Mother Teachers(2),1st to 7th class English Teacher and Incharges(F) are Required, Gopalpur, HNK.Cell.No: 93929 39652
AJW-243091

WANTED
★ Wanted Teachers to Teach Primary, Eng, Maths, Wardens M/F, PET, Watchman, AVSHS Dharmaram, Warangal, Cell.No: 9848672108, 9848181976
AJW-6858

WANTED
★ Wanted Teachers, to Teach Maths, Hindi for Primary and Principal is also Required. Master's High School. Fort Warangal. Cont : 9347903778
AJW-257114

WANTED
★ షాపులో పనిచేయుటకు వర్కర్ కావలెను. వయస్సు : 18 - 35 సం॥లు. లోకల్ వారికి ప్రాధాన్యత కలదు. సం॥ప్ర॥ 9848920998, 9948466998
AJW-243447

WANTED
★ హన్మకొండ, వరంగల్ లోకల్‌లో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ మరియు సూపర్‌వైజర్స్ అర్జెంటుగా కావలెను. జీతం : 12,000 నుండి 16,000. సం॥ప్ర॥ 9666336163
AJW-257201

PLOT FOR SALE
★ 300 గజాలు, East Facing, LRS Total Paid, Single Room with H.No: 28-5-474/2, చుట్టూ కాంపౌండ్ వాల్ With Gate సాయికృప కాలని రెడ్డిపురం ప్రాపర్టీ అమ్మకానికి కలదు. సం॥ప్ర॥ 9395561655
AJW-243538

PLOT FOR SALE
★ వరంగల్ ఉర్సు ప్రతాప్ నగర్ కాలనీలో పశ్చిమ ముఖం కలిగిన 256 గజాలు గల ఫ్లాట్ ఇల్లుతో సహా అమ్మకానికి కలదు. సం॥ప్ర॥ 9948923577
AJW-257110

PLOT FOR SALE
★ 200ft, NH-163 & 30ft రింగ్‌రోడ్ ఫేసింగ్ GWMC వరంగల్ పరిధిలో ఫుల్ డెవలప్, రాంపూర్ వెంచర్-1లో 16 ప్లాట్లు కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్ Ready to Construction, Bank లోన్ సౌకర్యం కలదు. సం॥ప్ర॥ 9010005556(రమేష్)
AJW-243545

PLOT FOR SALE
★ HNK నేషనల్ హైవేకు 2కి.మీ దూరంలో మిలీనియం స్కూల్ & పోలీస్ కాలనీలకు అతి దగ్గరలో 1 ఎకరం 8 గుంటలు స్థలం అమ్మబడును. సెల్: 9849345726
AJM-14208

PLOT FOR SALE
★ HNK నేషనల్ హైవేకు 1/2కి.మీ లో పలివేల్పుల శివారులో 33 ఫీ. తూర్పు రోడ్డు గల 1210 చ.గ. ప్లాటు అమ్మబడును. సెల్: 8919713712.
AJM-14209

FLAT FOR SALE
★ HNK నేషనల్ హైవే బైపాస్ రోడ్ ప్రక్కన గల TNGO'S ప్లాట్లలో ఉత్తరం రోడ్, ఉత్తరం వీధి పోటు గల 100 చ.గ. ప్లాట్ అమ్మబడును. సెల్: 8919713712.
AJM-14210

HOUSE FOR SALE
★ Hnk, Bheemaram Satyasai Colony Road.No :5లో Triplex House with Lift సౌకర్యం గల న్యూ Triplex House అమ్మబడును. సం॥ప్ర॥ 9959204001, 8712293991
AJW-257203

PLOT FOR SALE
★ Main Road Facing Plots for Commercial or Residential use on new National Highway for Sale. Plot area from 500Sqy to 8000Sqy, North-West Facing. Price Rs.12,000/sq yard. Please Contact : +91 6281317945
AJH-3220

3+2 స్కీం కలదు

HOUSE FOR SALE
★ హన్మకొండ, రెవెన్యూకాలనీ, ఫేజ్-2, నార్త్ ఈస్ట్ ఫేసింగ్, 2వైపుల రోడ్ గల , ఇ.నెం: 1-7-110, 106 గజాల పాత ఇల్లు అమ్మబడును. ధర: 40 లక్షలు. సం॥ప్ర॥ 9908539392
AJW-257157

FLAT FOR SALE
★ HNK గోపాల్‌పూర్, రేణుక ఎల్లమ్మ ఆర్చ్ ప్రక్కన, వైష్ణవిప్రైడ్ అపార్ట్‌మెంట్‌లో 2BHK, 907 Sft. రెండవ అంతస్తు, 24గం॥లు లిఫ్ట్(2 లిఫ్ట్‌లు) వాటర్ సదుపాయం, CCTV పర్యవేక్షణ & కార్ పార్కింగ్ సదుపాయం కలదు. సం॥ప్ర॥ 9440612249, 9440407679
AJW-257156

HOUSE FOR SALE
★ At Adalath, Subedari, Postal Colony Lane, G+1, House is for sale 416 Sq.Yrds. Cont: 9676082226
AJW-4364

FOR SALE
★ మంచి రన్నింగ్ కండిషన్లో ఉన్న బుక్స్,స్టేషనరీ మరియు గిఫ్ట్ సెంటర్ అమ్మబడును. లేబర్ కాలనీ, వరంగల్. సం॥ప్ర॥ 8919215394
AJW-257108

అమ్మబడును
★ వరంగల్, తిమ్మాపూర్ గ్రామం వద్ద 7గుంటలు వ్యవసాయ స్థలం మరియు కొత్తగా కన్‌స్ట్రక్షన్ చేయబడిన 1010Sft కలిగిన భవనం అమ్మకానికి కలదు.సం॥ప్ర॥ 8142030683
AJW-257112

FOR SALE
★ శ్రీ వేంకటేశ్వర ఫ్యామిలీ రెస్టారెంట్ అమ్మబడును, కిట్స్ కాలేజ్ దగ్గర, ఎర్రగట్టుగుట్ట, హన్మకొండ. సంప్రదించండి : 8523899140
AJW-257054

LEASE / RENT
★ రన్నింగ్‌లోవున్న హస్పిటల్ కాకాజి కాలనిలో లీజు/రెంటుకు ఇవ్వబడును. సం॥ప్ర॥ 8978639811
AJW-257202

ప్రకటనల కొరకు సంప్రదించండి
హన్మకొండ 9985400013 8978510273 9985411677
వరంగల్ 9949638376 9985408173
జనగామ 9866431354
మహబూబాబాద్ 9985418040
తొర్రూర్ 9985418040
నర్సంపేట 9949638376
భూపాలపల్లి 9985401232
పరకాల 9985401232

FLAT FOR SALE
★ 2BHK అపార్ట్‌మెంట్,1100 చదరపు అడుగులు, 5వ అంతస్తు, విశాలమైన గదులు మరియు బాల్కనీ. ములుగు హైవే, అజారా హాస్పిటల్ దగ్గర. 24 గంటల లిఫ్ట్ సదుపాయం CCTV పర్యవేక్షణ మరియు పార్కింగ్ సదుపాయం.సం॥ప్ర॥ 9573484967
AJW-6661

HOUSE FOR SALE
★ KU'X' Road Tata Dream land ఫంక్షన్‌హాల్ ఎదురుగా విశాల్ మార్ట్ ప్రక్కన అక్షర కాలని మెయిన్ రోడ్డుకు 200చ॥గ॥ G+2 నూతనంగా నిర్మించబడుతున్న అన్ని వసతులుగల ఇండిపెండెంట్ ఇల్లు అమ్మబడును. సెల్ : 9849007864
AJW-243449

FLAT FOR SALE
★ HNK-HYD Main Road, Near Bapuji Nagar, S/F, 180 S.Yards (22x73) with Old Construction 2 shutters, 3 Rooms back (2), Khammam, Highway, Shambhunipet, Vishwanath Colony, Main Road, 4th Bit N/F, Beside Gokulam Complex, 292 Yards, (with clear Title) Cell : 9010858566
AJW-4374

TO-LET
★ #1-7-1589 శ్రీనివాస నగర్, కాళోజీ క్షేత్రం దగ్గర, 2BHK 1st floor 8,500/-, 3rd floor 6000/- 24/7 CCTV అన్ని వసతులతో కిరాయికి కలదు. సం॥ప్ర॥ 9395561655
AJW-243537

ఎంతటి అసాధ్యమైన వ్యాధులకైనను హోమియో
★ వైద్య చికిత్సకై సం॥ప్ర॥ 36 సం॥ల Exp. డా॥ CH.జితేందర్ BHMS శ్రీ రాజరాజేశ్వర హోమియో క్లినిక్ OPP: న్యూ బస్టాండ్, హన్మకొండ. సం॥ప్ర॥ 9849117394
AJW-7690

సైనసైటిస్ సతాయిస్తుందా
★ నిరంతరం ముక్కు కారడం, తలనొప్పి, తుమ్ములు రావడం శ్వాసాడక పోవడం ఉంటే సంప్ర॥ డా॥ పొన్నశెట్టి శ్రీధర్, హోమియోఫిజీషియన్, హన్మకొండ బస్టాండ్, బాలసముద్రం రోడ్, ఫైర్ స్టేషన్ ఎదురుగా, హన్మకొండ. సంప్ర॥ 9959638214
AJW-7691

పాస్‌పోర్ట్ పోయినది
★ గౌడ శేషుకుమార్ S/o. ఐలయ్య Passport.No: Y7380527 మిస్సయినది. ఎవరికి అయిన దొరికినచో తగిన పారితోషికం అందించగలను. సం॥ప్ర॥ 9550686566
AJW-257304

PLOT FOR SALE
★ వరంగల్ జిల్లా, ధర్మసాగర్ నుండి కేవలం 5km distance ముప్పారం గ్రామం మేయిన్ రోడ్ పక్కనే కేవలం గజం: 6500/- (242 గజాలు) వివరాలకు : 6302280020
AJH-780

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడీవీటీ

ప్రతి నాలుగు లైన్ల క్లాసిఫైడ్ ప్రకటనకు రూ. 250/- మాత్రమే.
అదనపు లైనుకు రూ. 45/-
గమనిక : మీరు ఇచ్చే ప్రతీ ప్రకటనలకు 5% GST అదనంగా చెల్లించవలెను.



అడవిపై నిఘా

గూడూరు రేంజ్ పరిధిలోని అడవి

- సంపద పరిరక్షణకు ఇస్రో సరికొత్త విధానం
- ఎన్ఆర్ఎస్సీ ద్వారా పర్యవేక్షణ, పరిశీలన
- హెచ్చుదల.. తగ్గుదలపై వేగంగా నివేదిక
- అక్షాంశాలు, రేఖాంశాల ఆధారంగా గుర్తింపు

గూడూరు, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : అడవుల సంరక్షణలో సరికొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని ఇస్రో అందించింది. నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ (ఎన్ఆర్ఎస్సీ) ద్వారా అటవీ సంపదను అంతరిక్షం నుంచి అక్షాంశాలు, రేఖాంశాల ఆధారంగా లెక్కించవచ్చు. ఎక్కడ ఎంత విస్తీర్ణంలో ఉంది. ఏ ప్రాంతంలో తగ్గుముఖం, నరికివేతకు గురవుతుందో గుర్తించవచ్చు. ఈ విషయాలను తెలుసుకునేందుకు సుమారు 9 నెలల సమయం పట్టేది. అందులోనూ అంచనా లెక్కలు మాత్రమే ఉండేవి. ప్రస్తుత విధానంతో 5 రోజుల్లో కచ్చితమైన సమాచారం అందుబాటులోకి వస్తుంది.

అడవులను కాపాడేందుకు అటవీశాఖ నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. అడవుల శాతం తగ్గుదల ప్రభావంతో వాతావరణంలో మార్పులు చోటు చేసుకుంటున్నాయి. అడవులు సమృద్ధిగా పెరిగితేనే ప్రాణకోటికి ఉపయోగకరం. ఇప్పటి వరకు అటవీశాఖ అధికారులు ఉపగ్రహ చిత్రాలు, రిపోర్టులు తయారు చేయడానికి 9 నెలల కాలం పడుతుంది. వాటిని పొందాలంటే 4 నుంచి 5 నెలల సమయం పడుతుంది. కానీ ఎన్ఆర్ఎస్సీ విధానం ద్వారా కేవలం ఐదు రోజుల్లోనే నివేదిక వచ్చేలా చర్యలు చేపట్టారు. ఈ విధానాన్ని త్వరలో రాష్ట్రంలోని అన్ని జిల్లాలో అమలు చేయనున్నారు.



భీమునిపాదం వద్ద పిచ్చుకలు ఏర్పాటు చేసుకున్న గూళ్లు



గూడూరు అడవిలో సంచరిస్తున్న చుక్కల దుప్పులు

అడవుల పరిరక్షణకు నూతన విధానం

అడవుల శాతం తగ్గిపోతుండడంతో అడవుల రక్షణకు అటవీ శాఖ సరికొత్త కార్యక్రమాన్ని ఎన్ఆర్ఎస్సీ సహాయంతో చర్యలు చేపట్టింది. దీనివల్ల అడవుల విస్తీర్ణం తగ్గకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించి చర్యలు తీసుకోవచ్చు.

నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ (ఎన్ఆర్ఎస్సీ)

ఆక్రమణ నుంచి అడవులను రక్షించుకునేందుకు అటవీశాఖ ఎన్ఆర్ఎస్సీను రూపొందించింది. ఇది ఇస్రోలో ఒక భాగంగా ఉంది. నూతన సిస్టమ్‌ను ఎన్ఆర్ఎస్సీ కనిపెట్టింది. దీనితో అడవుల పరిరక్షణకు చర్యలు చేపడుతున్నారు. ఒక హెక్టార్ విస్తీర్ణంలో గల అడవుల మార్పును కనుగొనే అవకాశాలు ఉన్నాయి. ఆప్టికల్ రిమోట్ సెన్సింగ్, జియోగ్రాఫికల్ ఇన్ఫార్మేషన్ సిస్టమ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆటోమోషన్‌తో కలిసి పని చేస్తుంది. ఈ పథకాన్ని పైలట్ ప్రాజెక్టుగా సీసీఎఫ్ (చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్) భద్రాద్రి కొత్తగూడెం కింద ఉన్న ఖమ్మం, మహబూబాబాద్, సూర్యాపేట జిల్లాల్లో పరిశీలించారు.

అటవీ సంపదను తెలుసుకోవచ్చు..

అడవుల విస్తీరాన్ని అక్షాంశాలు, రేఖాంశాల ఆధారంగా గుర్తించనున్నారు. దీనివల్ల ప్రభుత్వానికి లాభం చేకూరనుంది. అటవీ ప్రాంతంలో జరిగిన పెరుగుదల, తరుగుదలను కనిపెట్టవచ్చు. ఎంత మొత్తంలో అటవీ నిర్మూలన జరిగిందనే విషయాలు స్పష్టంగా తెలియనున్నాయి. అడవి ధ్వంసం కాకుండా జంతు జాతికి ఇబ్బందులు కలుగకుండా చర్యలు చేపట్టవచ్చు.

మహబూబాబాద్ జిల్లాలో ప్రస్తుతం 2,87,670 హెక్టార్ల అటవీ విస్తీర్ణం ఉంది. అటవీశాఖ పరిధిలో 7 రేంజ్‌ల 45.07, భద్రాద్రి కొత్తగూడెం-60, ఖమ్మం-13, సూర్యాపేట-03 శాతం అడవులు ఉన్నట్లు ఆ శాఖ రికార్డులు పేర్కొంటున్నాయి.



అడవులను కాపాడేందుకు సరికొత్త విధానం

వి.చంద్రశేఖర్, ఎఫ్‌డీవో గూడూరు

అడవులను కాపాడేందుకు నూతన విధానానికి శ్రీకారం చుట్టాం. అటవి శాఖ నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ (ఎన్ఆర్ఎస్సీ) పేరుతో సరికొత్త విధానాన్ని అందుబాటులోకి తెచ్చింది. ఇస్రో అందించిన సరికొత్త సాంకేతిక పరిజ్ఞానంతో ఎన్ఆర్ఎస్సీ పని చేస్తుం ది. దీని అనుసంధానంగా ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా, అనావరణ్ వ్యవస్థలు పనిచేస్తాయి. దీని ద్వారా అటవీ సంపదను అంతరిక్షం నుంచే అక్షాంశాలు, రేఖాంశాల ఆధారంగా సులభంగా లెక్కించవచ్చు. అటవీ ప్రాంతంలో వన్య ప్రాణుల వేట, కలప స్మగ్లింగ్, అడవి భూములు అన్యాక్రాంతం కాకుండా అటవీ శాఖ చర్యలు తీసుకుంటుంది.



ఆలయంలోని 18 మెట్ల వద్ద అభిషేక పూజలు చేస్తున్న భక్తులు

ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ

స్వామికి ప్రత్యేక పూజలు

నర్సంపేట, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : నర్సంపేటలోని అయ్యప్ప ధర్మశాస్త దేవాలయంలో 25వ మండల పూజలో భాగంగా శనివారం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ సేవా చారిటబుల్ ట్రస్టు చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్, ఆలయ కమిటీ చైర్మన్ పైసా సురేశ్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆలయంలోని 18 మెట్ల వద్ద మహా పడిపూజను దాతలతో గురుస్వామి సీహెచ్ వెంకటేశ్‌శర్మ వేదమంత్రోచ్చరణల నడుమ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప ఉత్సవ విగ్రహాన్ని పల్లకిలో ప్రతిష్ఠించి గర్భగుడి నుంచి 18 మెట్ల వరకు పల్లకిలో ఊరేగింపుగా తీసుకువచ్చారు. ఈ సందర్భంగా స్వామికి పంచామృత అభిషేకం, జల, కలశ, పూలభిషేకం ఘనంగా నిర్వహించారు. మహాపడిపూజ సందర్భంగా మాలధారులు చేసిన స్వామి శరణుఘోష ఆలయంలో మార్మోగింది. పూజల అనంతరం మాలధారులు, పుష్పాభిషేకం, పడిపూజ దాతలకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్య క్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు చింతల కమలాకర్‌రెడ్డి, శ్రీరాంఈశ్వరయ్య, దొడ్డ రవీందర్, అనంతుల రాంనారాయణ, మాదారపు చంద్రశేఖరం, శ్రీరాముల శంకరయ్య, పుల్లూరి స్వామి, భూపతి లక్ష్మీనారాయణ, ట్రస్టు సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, ప్రధాన అర్చకులు దినేశ్‌మిశ్రా, భక్తులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాల ఇన్‌స్టాలేషన్, సర్వీసింగ్‌లో శిక్షణ

హసన్‌పర్తి, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): ఎస్‌బీఐ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ సంస్కృతి విహార్ హసన్‌పర్తి ఆధ్వర్యంలో 13 రోజుల్లోనే సీసీ టీవీ కెమెరా ఇన్‌స్టాలేషన్, సర్వీసింగ్‌లో ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు సంస్థ డైరెక్టర్ బాస రవి ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 14 నుంచి 26వ తేదీ వరకు శిక్షణ తరగతులు ఉంటాయని తెలిపారు. వరంగల్, ములుగు, భూపాలపల్లి, జనగామ, మహబూబాబాద్ జిల్లాలతో పాటు హనుమకొండ జిల్లాలోని కమలాపూర్, ఎల్కతుర్తి, భీమదేవరపల్లి, వేలేరు, ధర్మసాగర్ మండలాలకు చెందిన గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువకులు అర్హులని తెలిపారు. 19 నుంచి 45 ఏళ్లు ఉండి అర్హత కలిగిన అభ్యర్థులు స్వయంగా శిక్షణ తరగతులకు హాజరు కావాలని కోరారు. శిక్షణ సమయంలో ఉచిత భోజన, వసతితో పాటు శిక్షణ అనంతరం యోగ్యతా సర్టిఫికెట్లు అందజేస్తామని తెలిపారు. వివరాలకు 9704056522, 98493 07873 నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.



మీడియాతో మాట్లాడుతున్న మధుసూదనాచారి

మహాయాగంలో పాలుపంచుకోవాలి

శాసన మండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి

దామెర, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): లోక కల్యాణార్థమై మండలంలో నిర్వహిస్తున్న వేణుదత్త సువర్ణలక్ష్మి దాంపత్య వ్రత మహాయాగాన్ని సద్వినియోగం చేసుకోవాలని శాసన మండలి ప్రతిపక్ష నేత, మాజీ స్పీకర్ సిరికొండ మధుసుదనాచారి తెలిపారు. ఇందులో భాగంగా శనివారం జాతీయ రహదారి-163 దామెర బస్ స్టేజీ సమీపంలోని ఏకశిల పాఠశాల ఎదురుగా అమృత వాలీ వద్ద మహాయాగం నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించి వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దత్త అవధూత, భగవాన్ రామదూత స్వామి వారి ఆశీస్సులతో ఆదివారం ఉదయం 8 గంటలకు మహాయాగం ప్రారంభమవుతుందని తెలిపారు. మహాయాగంలో పాల్గొనే భక్తులకు భగవాన్ రామదూత స్వామి వారి అనుగ్రహ భాషణం ద్వారా ఆశీర్వచనం పొందవచ్చని పేర్కొన్నారు. యాగంలో పాల్గొనే భక్తులకు ఎలాంటి ప్రవేశ రుసుం లేదని, పూజా సామగ్రి కూడా ఉత్సవ వాటిక వద్ద ఉచితంగా అందజేస్తారని తెలిపారు. కార్యక్రమంలో దామెర మాజీ సర్పంచ్ దామెరుప్పుల శంకర్, ఒగ్లాపూర్ గ్రామాభివృద్ధి చైర్మన్ కేతిపెల్లి శ్రీధర్‌రెడ్డి, తక్కళ్లపహాడ్ మాజీ సర్పంచ్ దాడి మల్లయ్య, గండు రామకృష్ణ, పుల్యాల రఘుపతిరెడ్డి, కిన్నెర రమేష్, యార లింగారెడ్డి, కిన్నెర రమేష్, చిరు తదితరులు పాల్గొన్నారు.

మహాయాగానికి భారీ బందోబస్తు : ఏసీపీ

దామెర బస్ స్టేజీ సమీపంలోని ఏకశిల పాఠశాల ఎదురుగా అమృత వాలీ వద్ద నిర్వహిస్తున్న మహాయాగంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా భారీ బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు పరకాల ఏసీపీ జి.సతీష్‌బాబు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం మహాయాగం వద్ద ఏర్పాట్లను సతీష్‌బాబు పరిశీలించారు. మహాయాగంలో పాల్గొననున్న భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆయన వెంట పరకాల రూరల్ సీఐ పి.రంజిత్‌రావు, దామెర ఎస్సై కొంక అశోక్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

‘ఆరోగ్యశ్రీ’ నిధుల గోల్‌మాల్

(5వ పేజీ తరువాయి)

కోట్లాది రూపాయలను స్వాహా చేశారనే ఆరోపణలు ఉన్నాయి.

రూ.29.30 కోట్ల నిధుల గోల్‌మాల్

ఎంజీఎంకు 2021-24 మధ్య కాలంలో సుమారు రూ.29.30కోట్ల వరకు నిధులు విడుదల అయ్యాయి. ఈ నిధులను పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కావాల్సిన యంత్రాలు, వైద్య పరికరాలను కొనుగోలు చేయాల్సి ఉంటుందని ప్రభుత్వ నిబంధనల్లో పేర్కొన్నారు. అలాగే మెరుగైన వైద్య సేవల కోసం కూడా ఈ నిధులను వాడుకోవచ్చు. అయితే గత ప్రభుత్వం ప్రభుత్వ ఆస్పత్రులకు స్టేషనరీలకు కూడా డబ్బులు విడుదల చేయలేదు. దీంతో ఎంజీఎం ఖాతాల్లో నిల్వ ఉన్న ఆరోగ్యశ్రీ నిధులపై అప్పటి వైద్యాధికారులు, సిబ్బంది కన్ను పడిందనే టాక్ ఉంది. దీంతో స్టేషనరీ కొనుగోలు చేసినట్లు రికార్డులు సృష్టించినట్లుగా సమాచారం. స్టేషనరీ షాపుల యాజమానులతో ఒప్పందం చేసుకుని, వారికి 20శాతం కమిషన్ ఇచ్చి, నకిలీ బిల్లులతో కోట్లాది రూపాయలకు కన్నం వేశారు. పేపర్లు, న్యాప్‌కిన్‌లు, జిరాక్స్‌లు తదితర వాటి పేరిట రూ.2కోట్లకు పైగా డ్రా చేశారనే ఆరోపణలు ఉన్నాయి. బెడ్‌పై క్లాత్‌లు కూడా రూ.500కు కొనుగోలు చేసి. రూ.3వేలకు పైగా బిల్లులు సృష్టించారనే ప్రచారం జరుగుతోంది.

సివిల్ పనులకు కూడా సుమారు రూ.4కోట్ల వరకు ఖర్చు చేసినట్లుగా సమాచారం. తలుపులు, కిటికీలు, బాత్‌రూమ్‌లు తదితర మరమ్మతుల పేరుతో ఆరోగ్యశ్రీ నిధులను స్వాహా చేశారనే ప్రచారం ఉంది. కేంద్ర ఔషధ గిడ్డంగుల నుంచి ఎంజీఎం ఆస్పత్రికి కావాల్సిన మందులను ప్రభుత్వం సరఫరా చేస్తుంది. ఒకవేళ బయట మందులు కొనుగోలు చేయాలంటే ఆస్పత్రి కమిటీ ఏయే మందులు కొనుగోలు చేయాలో సిఫార్సు చేస్తుంది. జిల్లా కలెక్టర్ అనుమతితో మందులు కొనుగోలు చేయాల్సి ఉంటుంది. అయితే ఎవరి అనుమతులు లేకుండా.. అత్యవసరం అనే సాకుతో కోట్లాది రూపాయల విలువైన మందులు కొనుగోలు చేసినట్లు ప్రైవేటు మెడికల్ ఏజెన్సీల నుంచి బిల్లులు తీసుకుని కొందరు వైద్యులు, సిబ్బంది భారీ అవినీతికి పాల్పడ్డారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ఇక అత్యవసరం పేరిట ఆక్సిజన్ కొనుగోలు చేసినట్లు రికార్డులు ఉన్నాయని తెలిసింది. పేషెంట్ కేస్‌షీట్‌కు రూ.350 చెల్లించినట్లు నిధులు డ్రా చేసుకున్నట్లుగా సమాచారం. వాస్తవానికి ఈ పేషెంట్ కేస్ షీట్ మార్కెట్‌లో రూ.25కే లభిస్తుంది. 2021-24 మధ్యకాలంలో రూ.29.30కోట్ల వరకు నిధులు మంజూరైతే సుమారు రూ.18కోట్ల వరకు గతంలో విధులు నిర్వహించిన కొందరు వైద్యాధికారులు, సిబ్బంది స్వాహా చేసి ఉంటారనే ప్రచారం జరుగుతోంది. ప్రధానంగా గత పదేళ్లుగా ఎంజీఎంలో తిష్టవేసిన ఓ అధికారి తీరుపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. సదరు అధికారి సహకారంతో గతంలో ఇక్కడ పని చేసిన ఓ సీనియర్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ల పాత్ర కీలకంగా ఉందని ప్రచారం జరుగుతోంది. ఈ ముగ్గురు ఇతర రాష్ట్రాల్లో కూడా ఆస్తులు కూడబెట్టారనే చర్చ జరుగుతోంది. అక్రమంగా కొల్లగొట్టిన ఆరోగ్యశ్రీ డబ్బులతో ఫామ్‌హౌస్‌లు, విల్లాలతో సదరు అక్రమార్కులు ఎంజాయ్ చేస్తున్నారనే ప్రచారం వుంది.


అక్రమాలపై విచారణలు

ఎంజీఎంలో వరుసగా జరుగుతున్న సంఘటనలపై వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ దృష్టి సారించారు. పదోన్నతిపై వెళ్లిన ఓ ప్రొఫెసర్ ఎంజీఎంలో ఆరోగ్యశ్రీ నిధుల దుర్వినియోగంపై వైద్యశాఖ మంత్రికి తీసుకువచ్చినట్లుగా సమాచారం. వెంటనే వైద్యశాఖ ఉన్నతాధికారులను అప్రమత్తం చేశారు. మంత్రి ఆదేశాలతో గత ఫిబ్రవరి 7వ తేదీన నర్సంపేట, జనగామ వైద్యకళాశాలల ప్రిన్సిపాల్స్ డాక్టర్ మోహన్‌దాస్, డాక్టర్ గోపాల్‌రావు, జగిత్యాల వైద్యకళాశాల ఏడీ డాక్టర్ బాలాజీలతో కూడిన విచారణ కమిటీని ప్రభుత్వం నియమించింది. ఈ కమిటీ విచారణ పూర్తి చేసి ప్రభుత్వానికి నివేదిక అందించింది. అత్యవసరం పేరుతో అధికారులు ఆరోగ్యశ్రీ నిధులను దుర్వినియోగం చేశారని, అనుమతులు, టెండర్లు లేకుండా పనులు చేపట్టారని నిర్ధారించారు. దీనిపై ప్రభుత్వం హైదరాబాద్ గాంధీ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బి.నాగేందర్, ఉస్మానియా మెడికల్ కాలేజీ మైక్రోబయాలజీ ప్రొఫెసర్ డాక్టర్ శంకర్, ఎండోక్రైనాలజిస్టు ప్రొఫెసర్ డాక్టర్ బీసీలవేణిలతో కూడిన త్రీమెన్ కమిటీని నియమించగా, అక్టోబర్ 31న ఎంజీఎంలో విచారణ చేపట్టింది.

2021 నుంచి 2024 వరకు ఎంజీఎం సూపరింటెండెంట్‌లుగా పని చేసిన వారితో పాటు సెక్షన్ ఉద్యోగులను విచారించారు. క్యాష్‌బుక్‌లో పూర్తి వివరాలు లేకపోవడాన్ని గుర్తించారు. మందులు, సర్జికల్స్, సామాగ్రి, కంప్యూటర్లు, ఇతర కొనుగోళ్ల వివరాలను సేకరించారు. మొత్తంగా విచారణ పూర్తి చేసి త్రిసభ్య కమిటీ ప్రభుత్వానికి నివేదిక అందించింది. విచారణ కమిటీ, త్రిసభ్య కమిటీలు వేర్వేరుగా ఇచ్చిన నివేదికల ఆధారంగా ప్రభుత్వం ఎంజీఎంలో ఆరోగ్యశ్రీ నిధుల దుర్వినియోగంపై ప్రభుత్వం విజిలెన్స్ విచారణ చేపట్టింది. మూడు రోజుల క్రితం ఎంజీఎంలో పలు కీలకమైన ఫైళ్లను విజిలెన్స్ అధికారుల బృందం స్వాధీనం చేసుకుంది. అలాగే ఎంజీఎంలో ఏళ్ల తరబడి తిష్టవేసిన అధికారులను విచారించారు. విజిలెన్స్ రిపోర్టు ఆధారంగా అక్రమార్కులపై చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

ఆటల్లో అదుర్స్.. పోటీల్లో పతకాలు

- పేదింటి పిల్లలు క్రీడల్లో మెరికలు
- రాష్ట్ర, జిల్లాస్థాయి పోటీల్లో రాణిస్తున్న మైనార్టీ గురుకుల క్రీడా కుసుమాలు



వరంగల్ స్పోర్ట్స్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : వారంత గ్రామీణ ప్రాంతాలకు చెందిన నిరుపేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు. ఆర్థిక స్థోమత అంతంత మాత్రమే. చదువుపై ఉన్న ఆసక్తితో హనుమకొండ పెద్దమ్మగడ్డలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాల (టీజీఎంఆర్ఎస్, జేసీ) బాలుర-1 విభాగంలో 5వ తరగతి నుంచి ఇంటర్ వరకు విద్యను అభ్యసిస్తున్నారు. జీవితంలో స్థిరపడడానికి చదువుతో పాటు క్రీడల్లోనూ ఆసక్తి చూపిస్తున్నారు. తమ పాఠశాలలోని పీఈటీ, పీడీల వద్ద కబడ్డీ, హాకీ, లాన్‌టెన్నిస్, టగ్ ఆఫ్ వార్, కరాటే, సాఫ్ట్‌బాల్‌తో పాటు ఇతర క్రీడల్లో తర్ఫీదు తీసుకుంటున్నారు. ఇటీవల హనుమకొండ జేఎన్ఎస్ వేదికగా ఎస్‌జీఎఫ్ఐ ఆధ్వర్యంలో పలు విభాగాల్లో నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో స్వర్ణ, రజత, కాంస్య పతకాలను కొల్లగొట్టి రాష్ట్ర, జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించారు. జిల్లా, రాష్ట్రస్థాయి ఆటల్లో పాల్గొని ప్రత్యర్థులకు ముచ్చెమటలు పట్టిస్తున్నారు. ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో చదువుకునే క్రీడాకారులకు దీటుగా క్రీడల్లో విజయం సొంతం చేసుకుంటున్నారు. ఆటల్లో గెలుపే లక్ష్యంగా బరిలోకి దిగి ఆటల్లో అదుర్స్ అనిపించుకుంటున్నారు పేదింటి క్రీడా కుసుమాలు. ప్రస్తుత పరిస్థితుల్లో ఒక క్రీడలో ప్రావీణ్యం సంపాదించాలంటేనే కష్టం. అలాంటిది హనుమకొండలోని మైనార్టీ గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులు ఒక్కొక్కరు రెండు, మూడు క్రీడల్లో ప్రతిభ కనబర్చడం విశేషం. ప్రిన్సిపాల్ ఎం. అన్నపూర్ణ చొరవతో నిష్ణాతులైన పీఈటీ వెలుగాటి రాజిరెడ్డి, పీడీ అంబాల రవికుమార్ వద్ద శిక్షణ పొందుతున్నారు. విద్యార్థులు క్రీడల్లో ప్రతిభ చాటుతూ మైనార్టీ గురుకులాలకు కీర్తి, ప్రతిష్టలు తీసుకువస్తున్నారు. గురువుల ఆకాంక్షల మేరకు క్రీడల్లో కఠోర సాధనతో రాష్ట్ర జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడంతో పాటు పలు పతకాలు సాధించిన విద్యార్థుల మనోభావాలు ‘ఆంధ్రజ్యోతి’తో ప్రత్యేకం.

రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించా..

-ఎస్కే. అక్బర్‌అలీ, ఇంటర్ సాఫ్ట్‌బాల్ క్రీడాకారుడు



ఇటీవల హనుమకొండ నెహ్రూ స్టేడియం వేదికగా ఎస్‌జీఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి వరంగల్ జిల్లాస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో ఆడి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యా. మరిపెడ బంగ్లా సమీపంలోని మారుమూల గ్రామానికి చెందిన నేను హనుమకొండలోని మైనార్టీ గురుకులంలో ప్రస్తుతం ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నా. చదువుతో పాటు క్రీడల్లో రాణించి లక్ష్యాన్ని చేరుకుంటా.

స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగమే లక్ష్యం..

-కస్తూరి కార్తీక్, 8వ తరగతి కబడ్డీ క్రీడాకారుడు



చిన్నప్పటి నుంచి కబడ్డీ అంటే ఎంతో ఇష్టం. కబడ్డీలో ఇప్పటికే పలు జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొని పతకాలు సాధించా. పీడీ అంబాల రవికుమార్ సార్ వద్ద ప్రత్యేక శిక్షణ తీసుకుంటున్నా. కబడ్డీలో రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించి స్పోర్ట్స్ కోటాలో ప్రభుత్వ ఉద్యోగం సాధించడమే నా లక్ష్యం.

జాతీయస్థాయి స్వర్ణం సాధించా..

-టి. పునీత్, 5వ తరగతి ఉమ్మడి వరంగల్ జిల్లా



వరంగల్ జిల్లా వేదికగా ఇటీవల నిర్వహించిన జాతీయస్థాయి కరాటే పోటీల్లో 12 సంవత్సరాల వెపెన్స్ కటాస్ విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచి స్వర్ణ పతకం సాధించా. మూడేళ్లుగా కరాటే మాస్టర్ నాగ మహేష్ వద్ద శిక్షణ పొందుతున్నాను. ప్రస్తుతం మైనార్టీ గురుకుల పాఠశాలలో 5వ తరగతి చదువుతూ పాఠశాల పీఈటీ రాజిరెడ్డి సార్ వద్ద ఇతర క్రీడల్లోనూ శిక్షణ తీసుకుంటున్నా.

ధ్యాన్‌చంద్ స్ఫూర్తితో హాకీ ఆడుతున్నా..

-ఆర్. సాయిచరణ్, ఇంటర్ హాకీ క్రీడాకారుడు



దివంగత మేజర్ ధ్యాన్‌చంద్‌ను స్ఫూర్తితో హాకీలో శిక్షణ పొందుతున్నా. 7వ తరగతి నుంచి ఇక్కడే మైనార్టీ గురుకులంలో విద్యనభ్యసిస్తున్నా. ప్రస్తుతం ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్నా. హాకీ క్రీడను ప్రోత్సహించేలా ఆట మైదానాలు ఏర్పాటు చేసి రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించేలా చర్యలు చేపట్టాలి.



మానిపండు తెగులు సోకిన వరి

వరికి మానిపండు తెగులు

- ఆందోళన చెందుతున్న రైతులు
- విత్తనశుద్ధి చేయాలంటున్న అధికారులు

కాటారం, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): కాటుక తెగులుతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలంలోని పలు గ్రామాల పరిధిలో వరి పంటకు ఫాల్స్‌స్మట్ అని పిలువబడే తెగులు సోకడంతో రైతుల్లో ఆందోళన నెలకొంది. తెలుగులో కాటుక రోగం, మానిపండు తెగులుగా పిలువబడుతూ వరి పంట దిగుబడులపై ప్రభావం చూపుతుంది. వరి కంకులకు పసుపు పచ్చని, నల్లని పదార్థంతో కూడిన కాటుక లాంటి బాల్స్‌లాగా తెగులు కనిపిస్తుంది. పోతులవాయి, చింతకాని, కాటారం, గంగారం, జాదరావుపేట, దేవరాంపల్లి, రేగులగూడెం, గోపాల్‌పూర్, బూడిదపల్లి పరిధిలో వరి పంటలకు మానిపండు తెగులు సోకింది. ఈ తెగులు ఉత్పతి దిగుబడులపై ప్రభావం చూపుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఫాల్స్‌స్మట్ రావడానికి కారణాలు..

వరి పంటలో ఫాల్స్‌స్మట్ రావడానికి వివిధ కారణాలు ఉంటాయని ఏడీఏ శ్రీపాల్, ఏవో పూర్ణిమ తెలిపారు. వాతావరణంలో అధిక ఆర్ద్రత, తక్కువ ఉష్ణోగ్రత కలిగి ఉన్నప్పుడు తెగుళ్లు రావడానికి అవకాశముంటుందన్నారు. ఫంగస్, తెగుళ్లు అధిక నత్రజని (యూరియా)వాడిన పొలాల్లో వస్తుందన్నారు. ఈ తెగులు గాలి ద్వా రా ఒక పొలం నుంచి వేరొక పొలానికి వ్యాప్తి చెందుతుంది. పూత, గింజల దశలో ఇది వస్తుంది. మొదట ఆరెంజ్ రంగులో ఉండే స్పోర్స్ తర్వాత పచ్చని, నల్లని రంగులోకి మారుతాయి. ఈ తెగులు సోకడం వల్ల 30- 40 శాతం దిగుబడులు తక్కువగా రావడానికి ఆస్కారం ఉంది.

తెగులు నివారణ మార్గాలు

పంట పొలాలను శుభ్రంగా ఉంచుకోవాలి. విత్తనాలను తప్పని సరిగా ఫంగిసైడ్స్‌తో విత్తన శుద్ధి చేయాలి. ఈ తెగుళ్లను తట్టుకునే రకాలు, సర్టిఫైడ్ విత్తనాలనే వేసుకోవాలి. అధిక నత్రజని ఉండే యూరియా, అమ్మోనియా లాంటి ఎరువులను ఎక్కువగా వాడొద్దు. పంట మార్పిడి చేయాలి. ఫాల్స్‌స్మట్ సోకిన పొలాల నుంచి తీసిన విత్తనాలను అసలే వాడొద్దు. తెగులు సోకితే కార్బండిజమ్ మందు లేదా ప్రొపికొనాజోల్ 1 ఎం.ఎల్. లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలి. సర్టిఫైడ్ చేసిన సీడ్ మాత్రమే వేసుకోవాలని ఏవో పూర్ణిమ తెలిపారు.



మెడికల్ కళాశాల బాలుర వసతి గృహాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మురళీనాయక్

'విద్యార్థులకు ప్రభుత్వం పెద్దపీట'

నెహ్రూసెంటర్, నవంబర్ 15 (ఆంధ్రజ్యోతి) : మెడికల్ విద్యార్థుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని స్థానిక ఎమ్మెల్యే మురళీనాయక్ అన్నారు. మహబూబాబాద్‌లోని నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ వైద్య కళాశాలలో మెడికల్ విద్యనభ్యసించే విద్యార్థుల కోసం బాలుర వసతి గృహాన్ని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటే ప్రజల ప్రభుత్వమని, విద్య, వైద్యం కోసం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో సమావేశం

కేసముద్రం, నవంబరు15 (ఆంధ్రజ్యోతి) : మండలంలో ధాన్యం, మొక్కజొన్న, పత్తి కొనుగోలు చేసేకేంద్రాల నిర్వాహకులు, వివిధ శాఖల అధికారులతో తహసీల్దార్ వివేక్ ఆధ్వర్యంలో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు ఇబ్బందులు కలుగకుండా మద్దతు ధర లభించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎస్ఐ క్రాంతికిరణ్, ఎంపీవో బి.వెంకన్న, మార్కెట్ కార్యదర్శి రాజేంద్రప్రసాద్, రాజు, రెవెన్యూ, సీసీఐ, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

స్కూల్‌కు పుస్తకాల అందజేత

కేసముద్రం, నవంబరు15 (ఆంధ్రజ్యోతి) : ఉప్పరపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల గ్రంథాలయానికి నేషనల్ ఫస్ట్ హ్యూమన్ చైన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం పుస్తకాలను ఎంఈవో యాదగిరి చేతుల మీదుగా అందజేశారు. హెచ్ఎం చంద్రశేఖర్ కాట్రగడ్డ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డిజిటల్ సేవలు షురూ..

● జిల్లా విద్యుత్‌శాఖ అధికారి విజేందర్‌రెడ్డి

మహబూబాబాద్ రూరల్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : వినియోగదారులకు ఉత్తమ సేవలు అందించటం కోసం సాంకేతికతను అందిపుచ్చుకొని, 20రకాల డిజిటల్ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు జిల్లా విద్యుత్‌శాఖ అధికారి విజేందర్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారుల సౌకర్యార్థం టీజీఎన్‌పీడీసీఎల్ యాప్‌ను రూపొందించి, అందులో సేవలను వినియోగదారులువినియోగించుకునే విధంగా రూపొందించినట్లు చెప్పారు. రిపోర్టర్ ఆన్ ఇన్సిడెంట్, కంజూమర్ గ్రీవెన్స్ కంప్లెంట్ స్టేటస్, రీఓపెన్ కంప్లైంట్, సెల్ఫ్ రీడింగ్, పేబిల్స్, బిల్ హిస్టరీ, ఆన్‌లైన్ పేమెంట్ హిస్టరీ, కొత్త కనెక్షన్ తీసుకునేందుకు కావాల్సిన వివరాలు, లింక్ ఆధార్, మొబైల్, డొమెస్టిక్ బిల్లు, కొత్త కనెక్షన్ ఎలాతీసుకోవాలి, పేరు, లోడ్ మార్పిడి గురించి, పవర్ కంజంప్షన్ గైడ్‌లైన్స్, టారీఫ్ డిటేల్స్, ఎనర్జీ, సేవింగ్ టిప్స్, సేఫ్టీ టిప్స్, ఫీడ్ బ్యాక్, మై అకౌంట్, వినియోగదారుల బిల్లు సమాచారం, వినియోగదారుల పరిధిలోని అధికారి వివరాలు, కాంటాక్ట్ యాజ్ ఫీచర్స్ లాంటి సేవలు ఉపయోగించుకోవచ్చన్నారు. వినియోగదారులకు ఎలాంటి విద్యుత్ సమస్యలు తలెత్తిన 1912 టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

శిక్షణ శిబిరాన్ని సందర్శించిన డీడీ

నెహ్రూసెంటర్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : గిరిజన సంక్షేమశాఖలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల శిక్షణ శిబిరాన్ని శనివారం గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ దేశీరాం నాయక్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఈదులపూసపల్లి జడ్పీహెచ్ఎస్‌లో ఐదురోజుల పాటు ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా దేశీరాంనాయక్ ఉపాధ్యాయులకు ఇచ్చే శిక్షణపై అడిగి తెలుసుకున్నారు. జిల్లా కేంద్రంలో మొత్తం 4 సెంటర్ల ద్వారా ఉపాధ్యాయులకు కెపాసిటి బిల్డింగ్ అంశంపై ఐదురోజులు శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. అధికారులు పాల్గొన్నారు.

కూరగాయలు పిరం..

మహబూబాబాద్ టౌన్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : మొంథా తుపాన్ రైతులను నష్టపర్చగా.. పరోక్షంగా ప్రజలందరిపై పడింది. దీని ప్రభావం కర్షకుల మీదనే కాదు.. సామాన్యులను అతలాకుతలం చేస్తుంది. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో వరి, పత్తి, మొక్కజొన్న, మిర్చి పంటలే కాకుండా.. కూరగాయల తోటలు సైతం తీవ్రంగా దెబ్బతినడంతో, వాటి ధరలు ఆకాశన్నంటుతున్నాయి. తుపాన్‌కు ముందు సాధారణ, మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉన్న ధరలు.. ఆ తర్వాత ఒక్కసారిగా అమాంతంగా ధరలు రెట్టింపై సామాన్య ప్రజలపై మోయలేని భారం పడింది.

రోజు కూలీలకు వెళ్లే పేదలు పచ్చడి మెతుకులు తినాల్సిన దైన్యస్థితి నెలకొంది. ఏ కూరగాయల ధరలు చూసినా కిలో రూ.100కు చేరువ కావడంతో సామాన్యులు కొనుగోలు చేయలేక పోతున్నారు. రూ.500 చేతిలో పట్టుకుని వెళితే సరిగ్గా సంచి కూడా నిండడం లేదని, ఐదు రోజులు కూడా రావడం లేదని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మొంథా తుపాన్, శివుడికి ప్రీతిపాత్రమైన కార్తీక మాసం, అయ్యప్ప దీక్షలుండడంతో పాటు వివాహాది శుభకార్యాలుండడంతో కూరగాయల వినియోగం విపరీతంగా పెరిగింది. అటు మొంథా తుపాన్‌తో దిగుబడి, తగ్గడం ఇటు కూరగాయల వినియోగం పెరగడంతో ధరలు మండి పోతున్నాయి.

బియ్యం ధరలకూ రెక్కలు..

ఇటీవల తెలుగు రాష్ట్రాల్లో మొంథా తుపాన్ ప్రభావంతో కురిసిన అకాల వర్షాలతో కూరగాయల పంటలు దెబ్బతిని ధరలు ఆకాశాన్నంటాయి. వేటి ధరలు చూసినా కిలో రూ.80 వరకు ధర పలుకుతోంది. గతంలో కిలో రూ.40 ఉంటే అవి ప్రస్తుతం రూ.80కి రెట్టింపు అయ్యా యి. చిన్న కుటుంబం ప్రతీరోజు ఒక కూరగాయలకే రూ.100 ఖర్చు చేయాల్సి వస్తోంది. ఇక ఉమ్మడి కుటుంబం అయితే పెద్ద మొత్తంలోనే ఖర్చు చేయక తప్పడం లేదు. ఇవేకాక వరి పంట దెబ్బతినడంతో ధాన్యం దిగుబడి తగ్గి నిత్యావసర సరుకుల్లో ఒకటైన బియ్యం ధరలు పెరిగాయి.

దూరప్రాంతాల నుంచి దిగుమతితో..

మహబూబాబాద్ జిల్లాలోని మల్యాల, అమనగల్, సాలార్‌తండా, సింగారం, ఈదులపూస పల్లి, పర్వతగిరి, రజాలిపేట, కేసముద్రం మండలం తాళ్లపూసపల్లి, కల్వల, కురవి మండల నేరడ, నర్సింహులపేట మండలం బొజ్జన్నపేట తదితర గ్రామాలతో పాటు శివార్లలోని గిరిజనతండాల్లో రైతులు కూరగాయల పంటలను పండిస్తారు. గిరిజన రైతులు పండించిన కూరగాయలను ప్రతీరోజు మానుకోట మార్కెట్‌కు తీసుకువచ్చి వ్యాపారులకు విక్రయించేవారు. కొంత మంది నేరుగా వినియోగదారులకు అమ్ముకునే వారు. స్థానిక కూరగాయల వ్యాపారులు వీటికి తోడు మరికొన్నింటిని ఇతర ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకుని విక్రయించే వారు.

గ్రామాల్లో కోతుల బెడదతో కూరగాయల పంటల సాగు తగ్గడం, వర్షాలతో తోటలు, ఆకుకూరలు దెబ్బతినడంతో ఇక్కడ కూరగాయలు దొరక్క వ్యాపారులు తెలంగాణలోని వరంగల్, ఖమ్మం, ఏపీలోని విజయవాడ నుంచి దిగుమతి చేసుకుని విక్రయిస్తున్నారు. పంటలు దెబ్బతిని ధరలు పెరగడంతో పాటు రవాణా (ట్రాన్స్‌పోర్టు) చార్జీలు వ్యాపారులకు అదనపు భారంగా మారాయి. ఈ క్రమంలో కూరగాయల ధరలు రెట్టింపు అయ్యాయి. దీంతో సామన్య, మధ్య తరగతి ప్రజలకు కూరగాయలు అందని ద్రాక్షలా మారాయి. ఏది ఏమైనా మొంథా తుపాన్ ప్రభావం కూరగాయల ధరలపై పడి అవి కొనుగోలు చేయాలంటేనే ప్రజలకు జంకుతున్నారు, అలా వాటి ధరలు భగ్గుమంటున్నాయి.



మానుకోట మార్కెట్‌లో కూరగాయలు విక్రయిస్తున్న వ్యాపారి

కూరగాయలు	తుపాన్‌కు ముందు (కిలో)	ప్రస్తుత ధర (కిలో)
టమాట	రూ.20	రూ.40 నుంచి 50
వంకాయ	రూ.40	రూ.80
బెండకాయ	రూ.40	రూ.80
కాకరకాయ	రూ.40	రూ.80
దోసకాయ	రూ.30	రూ.60
బీట్‌రూట్	రూ.40	రూ.80
క్యారెట్	రూ.60	రూ.100
క్యాబెజీ	రూ.30	రూ.60
చిక్కుడు కాయ	రూ.60	రూ.120నుంచి 150
బీరకాయ	రూ.40	రూ.80
దొండకాయ	రూ.40	రూ.70
కొతిమీర	రూ.50	రూ.120
పుదీనా	రూ.50	రూ.120
పచ్చిమిర్చి	రూ.40	రూ.80

దూర ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకుంటున్నాం.

మేదరమెట్ల వెంకట్రావు, కూరగాయల వ్యాపారి, మానుకోట



మొంథా తుపాన్‌తో కురిసిన అకాల వర్షాలతో ఈ ప్రాంతంలో కూరగాయల పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఈ క్రమంలో వరంగల్, ఖమ్మం, విజయవాడ లాంటి ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకుంటున్నాం. అక్కడ కూడా వర్షాలు పడి పంటలు దెబ్బతినడంతో ధరలు పెరిగాయి. మరోపక్క ట్రాన్స్ పోర్టు చార్జీలు అదనంగా పడడంతో కూరగాయల ధరలు బాగా అయ్యాయి.

ధరల పెంపుతో ఆర్థిక భారం

బొడ్డుపెల్లి రజిత గృహిణి, మానుకోట



ఇటీవల కాలంలో కూరగాయల ధరలు విపరీతంగా పెరిగాయి. మాది ఉమ్మడి కుటుంబం మేము ప్రతీరోజు రెండు నుంచి మూడు కిలోల కూరగాయలు కొనుగోలు చేస్తాం. అంటే ఒక్క కూరగాయలకే రోజుకు రూ.200 నుంచి 300 ఖర్చు అవుతోంది. వారానికి 20 కేజీల కూరగాయలు అవసరపడుతాయి. వాటి ధరలు పెరగడంతో కుటుంబంపై ఆర్థిక భారం పడుతోంది.

సీపీఐ బస్సు జాతాను జయప్రదం చేయండి



బస్సు జాతా కరపత్రాలను ఆవిష్కరిస్తున్న పట్టణ కార్యదర్శి కుమార్

మహబూబాబాద్ టౌన్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : సీపీఐ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఖమ్మంలో డిసెంబర్ 26న జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని నిర్వహిస్తున్న బస్సుజాతా ఈనెల 20న మానుకోటకు చేరుకుంటుందనిపెద్దసంఖ్యలో ప్రజలు తరలివచ్చి జయప్రదం చేయాలని ఆ పార్టీ పట్టణ కార్యదర్శి పెరుగుకుమార్ పిలుపునిచ్చారు. మహబూబాబాద్ వీరభవన్‌లో శనివారం బస్సుజాతా కరపత్రాన్ని శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 15న ఆదిలాబాద్ జిల్లా జోడేఘాట్ నుంచి ప్రారంభమైన బస్సుజాతా ఈనెల 20న మానుకోట జిల్లా కేంద్రానికి చేరుకుంటుందని చెప్పారు. ఈ జాతకు ఘన స్వాగతం పలికి సాయంత్రం 5 గంటలకు సభను ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. ఈ జాతాలో సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్‌రెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు శంకర్, జిల్లా కార్యదర్శి బి.విజయసారథి హాజరవుతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో రేషపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, వీరవెళ్లి రవి, అజ్మీర వేణు, జలగం ప్రవీణ్, మంద శంకర్, నూనావత్ బాలు పాల్గొన్నారు.

రేపటి నుంచి సీసీఐ కొనుగోళ్లు బంద్

మహబూబాబాద్ అగ్రికల్చర్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : పత్తి పరిశ్రమలు ఎదుర్కొంటున్న సమస్యలపై రాష్ట్ర కాటన్ అసోసియేషన్ బంద్ పిలుపు మేరకు జిల్లాలో సోమవారం నుంచి సీసీఐ కొనుగోళ్లు బంద్ కానున్నాయి. మహబూబాబాద్, కేసముద్రం, తొర్రూరులోని సీసీఐ కొనుగోళ్లు ఈ నెల 17 నుంచి తిరిగి మరల ప్రకటించే వరకు పత్తి కొనుగోళ్లు జరపబోమని జిన్నింగ్ మిల్లుల యజమానులు శనివారం ప్రకటించారు. దాంతో రైతులు సీసీఐ కొనుగోళ్లకు అమ్మకానికి పత్తి తీసుకువచ్చి ఇబ్బందులు పడవద్దని మానుకోట మార్కెట్ చైర్మన్ సుధాకర్, కార్యదర్శి సృజన్‌బాబు, కేసముద్రం మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి తెలిపారు. కాగా, మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్‌లో సోమవారం ఒక్కరోజు కాటన్ అసోసియేషన్ బంద్‌కు మద్దతుగా వ్యాపారులు ఖరీదులు చేపట్టరని మార్కెట్ కార్యదర్శి తెలిపారు. రైతులు గమనించాలని కోరారు.

మహాసభను జయప్రదం చేయాలి

పాలకుర్తి, నవంబరు 15(ఆంధ్రజ్యోతి): జనగామలో 30న జరిగే గొర్రెలు, మేకలు పెంపకందారుల సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు నకీర్త యాకయ్య, జిల్లా కార్యదర్శి సాదం రమేష్ కోరారు. శనివారం పాలకుర్తిలో ఆ సంఘం కరపత్రాలను ఆవిష్కరించారు. నాయకులు జిట్టబోయిన రమేష్, కొంగరి ఐలయ్య, బెల్లి యుగందర్ ఉన్నారు.

పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం

సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి



మాట్లాడుతున్న విజయసారథి

గార్ల, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : కమ్యూనిస్టు పోరాటాల ద్వారానే ప్రజల సమస్యలు పరిష్కారం చూపడం జరుగుతుందని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి అన్నారు. శనివారం మద్దివంచ గ్రామంలో సీపీఐ మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని, మాట్లాడారు. దేశంలో సీపీఐ వందేళ్ల చరిత్ర కలిగి ఉందని, శతాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా ఈ నెల 21న గార్లకు వచ్చే బస్సు జాతాను విజయవంతం చేయాలన్నారు. జంపాల వెంకన్న, మాగం లోకేశ్, కె.శ్రీనివాస్, సంగు రమేష్, సారిక శ్రీనివాస్, కృష్ణమూర్తి, జనార్దన్, దార్ల నగేష్, నాగరాజు, పిచ్చయ్య, భిక్షమయ్య, రాంబాబు పాల్గొన్నారు.

పైపులైన్ ఏర్పాటు పేరుతో రోడ్లు ధ్వంసం

మహబూబాబాద్ టౌన్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : మహబూబాబాద్ మునిసిపల్ పరిధి బేతోలు గ్రామంలో మిషన్ భగీరథ పైపులైన్ ఏర్పాటు పేరుతో ఇష్టారీతిన సీసీరోడ్లను తవ్వి ధ్వంసం చేస్తున్నారని మాజీ సర్పంచ్ జి.సంతోష్, గ్రామస్థులు షేక్ ఖాదార్ బాబా, పాల్వాయి సుధాకర్ ఆరోపించారు. మహబూబాబాద్ మునిసిపల్ కార్యాలయంలో శనివారం డీఈ ఉపేందర్‌కు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిషన్ భగీరథ 2.0 పథకం ద్వారా గ్రామంలో మంచినీటి సమస్య పరిష్కారం కోసం ఇంటింటికి నల్లా నీరందించాలని రూ.30 లక్షలతో తాగునీటి పైపులైన్‌లు వేస్తున్నారు. ఈ క్రమంలో జేసీబీ ద్వారా సీసీ రోడ్లను తొలగిస్తూ వాటిని తిరిగి పూడ్చడం లేదంటూ దీంతో ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. నాలుగు నెలలుగా కొనసాగుతన్న పైపులైన్ పనులను త్వరగా పూర్తి ధ్వంసమైన సీసీ రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఏర్పుల రాజు, ఆదిముల హుస్సేన్, వేణుకుమార్, ఎల్లయ్య, జావిద్, వెంకన్న, అఫ్రిద్, నవీన్, ప్రశాంత్ పాల్గొన్నారు.



డీఈ ఉపేందర్‌కు వినతి పత్రాన్ని అందిస్తున్న బేతోలు గ్రామస్థులు

మేడారంలో క్యూలైన్స్‌కు నూతన గ్రిల్స్



మేడారం గద్దెల ప్రాంగణం విస్తరణ, అభివృద్ధి పనుల్లో భాగంగా నూతనంగా ఏర్పాటు చేయనున్న క్యూలైన్స్ గ్రిల్స్ నమూనాను మంత్రి కొండా సురేఖ హైదరాబాద్‌లోని సచివాలయంలో శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహాజాతర వేళ కోట్లాది మంది భక్తులు వనదేవతలనుదర్శించుకునేందుకు వస్తారని, క్యూలైన్లు సాఫీగా సాగేందుకు బ్రాస్ గ్రిల్స్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. 200 ఏళ్లపాటు మన్నికగా ఉండేలా గ్రిల్స్‌ను పటిష్టంగా తయారు చేయిస్తున్నామన్నారు. ఈ గ్రిల్స్‌ను గద్దెల ప్రాంగణంలో సుమారు ఆరు మీటర్ల లోతులోకి దింపి నిలబడుతున్నట్లు చెప్పారు.

– ఆంధ్రజ్యోతి, హైదరాబాద్

గాయపడిన వ్యక్తి మృతి

నెల్లికుదురు, నవంబర్ 15 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని రావిరాల గ్రామంలో వరికోత మిషన్‌ను బైక్ ఢీకొని గాయపడిన మారపాక సతీష్ (39) వరంగల్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. ఎస్సై సీహెచ్.రమేష్‌బాబు కథనం ప్రకారం. మారపాక సతీష్ కారు డ్రైవర్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఈనెల 13న రాత్రి నెల్లికుదురులోని వివాహ వేడుకలకు బైక్‌పై వెళ్లాడు. తిరిగి వస్తున్న క్రమంలో రావిరాల గ్రామశివారులో రోడ్డుపై ఆగిఉన్న వరికోత మిషన్‌కు బైక్ ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయి. గ్రామస్థులు వెంటనే ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. అనంతరం ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడికి భార్య మనీషా, కూతురు, కుమారుడు ఉన్నారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, పోస్టుమార్టంకు తరలించినట్లు ఎస్సై పేర్కొన్నాడు.

ట్రాక్టర్, కారు ఢీకొని ఇద్దరికి తీవ్ర గాయాలు

కేసముద్రం, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : కేసముద్రం రైల్వే ఓవర్ బ్రిడ్జి వద్ద శనివారం రాత్రి ట్రాక్టర్‌ను ఎదురుగా వంతెన దిగుతున్న కారు వేగంగా ఢీకొట్టడంతో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ట్రాక్టర్ మొక్కజొన్నల లోడ్‌తో పొట్టి శ్రీరాములు సెంటర్ నుంచి మార్కెట్‌కు వెళుతోంది. అదే సమయంలో ఆర్‌వోబీ పైనుంచి వేగంగా ఒక కారు వచ్చి ట్రాక్టర్‌ను ఢీకొట్టడంతో కారు ధ్వంసమై అందులో ప్రయాణిస్తున్న ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. 108లో క్షతగాత్రులను మహబూబాబాద్‌కు తరలించారు. గాయపడిన వారు ఇదే ప్రాంతంలో అద్దెకు ఉండే ఆంధ్రప్రదేశ్‌కు చెందిన యాకాంబ్రం, సుబానీ అని తెలిసింది.

గ్రంథాలయాలు.. విజ్ఞాన కేంద్రాలు

● డీపీఆర్వో రాజేంద్రప్రసాద్



పుస్తక ప్రదర్శనను ప్రారంభిస్తున్న రాజేంద్రప్రసాద్

మహబూబాబాద్ టౌన్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : గ్రంథాలయాలు... విజ్ఞాన కేంద్రాలని, వాటిని సద్వినియోగం చేసుకుని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ అధికారి (డీపీఆర్వో) రాజేంద్ర ప్రసాద్ అన్నారు. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని మహబూబాబాద్ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో శనివారం పుస్తక ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన డీపీఆర్వో రాజేంద్రప్రసాద్ మాట్లాడారు. పుస్తకాలు జ్ఞానాన్ని అందిస్తాయని, విజ్ఞానాన్ని అందించే గ్రంథాలయాలు సమాజానికి గుండెకాయ లాంటివని పేర్కొన్నారు. ప్రపంచాన్ని మార్చే శక్తి ఒక్క పుస్తకానికి మాత్రమే ఉందని, బాల్యం నుంచే విద్యతో పాటు పుస్తక పఠనంపట్ల పిల్లల్లో ఆసక్తి పెంచాలని తద్వారా విజ్ఞానవంతమైన సమాజ నిర్మాణం జరుగుతుందన్నారు. కాగా, గ్రంథాలయంలో బాల సాహిత్యం, ఆధ్యాత్మిక సాహిత్యం, అభ్యుదయ సాహిత్యం, రెఫరెన్స్ నవలలు, దేశ నాయకుల చరిత్రలు, నిఘంటువులు, పోటీ పరీక్షలకు సంబంధించిన అకాడమీ పుస్తకాలను ప్రదర్శించారు. గ్రంథాలయ పాలకులు జి.విజేందర్, సీహెచ్. రవి, రుద్రారపు వీరేందర్, బొడ్డుపల్లి భూలక్ష్మి, బి.యాదమ్మ, గ్రంథాలయపాఠకులు ముఖేష్, శ్రీకాంత్, శారద, దేవ్‌సింగ్ పాల్గొన్నారు.

ఘనంగా బిర్సాముండా జయంతి

నెహ్రూసెంటర్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : మహబూబాబాద్ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బిర్సాముండా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులచే సాంస్కృతిక, వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ గుగులోతు దేశీరాంనాయక్, గిరిజన సంఘాల నాయకులు చింత రమేష్, వట్టం ఉపేందర్, వీరయ్య, బోడ లక్ష్మణ్, అధికారులు భాస్కర్‌రావు, ఉపేందర్, రాములు, సారయ్య, విజయ, కొమ్మాలు, శ్రీకాంత్, పెనక ప్రభాకర్, శ్రీనివాసరావు, వాసం సారంగపాణి, ఆదిలక్ష్మి, సక్రు, కోటేశ్వరి, బాబు, కిషన్ పాల్గొన్నారు.

● మహబూబాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బిర్సా ముండా జయంతిని నిర్వహించారు. బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఎస్టీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్ మాట్లాడుతూ జార్ఖండ్ రాష్ట్రంలోని జన్మించిన బిర్సాముండా నాడు బ్రిటీష్ మిషనరీలు ఆక్రమించుకున్న భూములను తిరిగి తమకు అప్పగించాలని కోరడంతో వారు అంగీకరించకపోగా బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా పోరాడారని చెప్పారు. ఆయన పోరాటాలకు స్ఫూర్తిగా భారత పార్లమెంటులో బిర్సాముండా విగ్రహాన్ని ఏర్పాటు చేశారని, ఆయన పుట్టిన రోజును జన్ జాతీయ గౌరవ దివస్‌గా ప్రకటించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు నీరుటి లక్ష్మీనారాయణ, లింగాల వీరభద్రం, మిట్టకంటి రాంరెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అజ్మీర సురేష్‌నాయక్, బోడ రాము, శ్యామ్ పాల్గొన్నారు.

● మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కుమరం భీం విగ్రహం వద్ద ఆదివాసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో బిర్సాముండా జయంతి వేడుకలను నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంఘాల జేఏసీ చైర్మన్ పూనం శ్రీనివాస్, తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్, టీపీ జాక్ చైర్మన్ మైస శ్రీనివాస్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వాసం రామకృష్ణ, ఆనంద్‌కుమార్, నరేష్, సహదేవ్, శశి, బుల్లెట్ వెంకన్న, గణేష్ పాల్గొన్నారు.

● గూడూరు మండలంలోని గూడూరు, అయోధ్యపురం, దామెరవంచ గ్రామాల్లోని అన్ని పాఠశాలల్లో బిర్సాముండా జయంతి ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి, నివాళ్లర్పించారు. ఎంఈవో రవికుమార్, హెచ్ఎంలు సత్యనారాయణ, ఆదినారాయణ పాల్గొన్నారు.



మానుకోటలో బిర్సా ముండా చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్, ఎస్టీ సెల్ నేతలు

ఆశయ సాధనకు కృషి చేయాలి

● ఎడ్యుకేషన్ : ఆదివాసీల ఆరాధ్య నాయకుడు బిర్సాముండా ఆశయ సాధనకు కృషి చేయాలని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చాగంటి ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఈదులపూసపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో బిర్సాముండా జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ ఆదివాసీల అణచివేత, బ్రిటీష్ ప్రభుత్వం ఆకృత్యాలు, వలసవాదం, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడిన గొప్ప నాయకుడు బిర్సాముండా అని కొనియాడారు. ఆయన స్ఫూర్తితో నేటి యువత ముందుకు సాగాలని కోరారు.

ఫిజికల్ డైరెక్టర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు చాంప్లా నాయక్ మాట్లాడుతూ నేటి ఆదివాసీ యువతరానికి బిర్సాముండా దిక్సూచి అని పేర్కొన్నారు. నాగరాజు, సుధాకర్, కోటయ్య, రమేష్, నాగేశ్వర్‌రావు, దేవేందర్, ప్రవీణ్, పద్మ, సుశీల, విజయ, లలిత, వాల్యానాయక్, దేవీలాల్, వెంకన్న, శంకర్ పాల్గొన్నారు.

